RNI : APBIL/2023/86665

రాయల్ జర్నలిజం
ద్విభాషా దినపత్రిక
ROYAL JOURNALISM


గుంటూరు, సంపుటి : 02 సంచిక : 2 | శనివారం 18 జనవరి 2025 | చీఫ్-ఎడిటర్ : చల్లా శ్రీనివాసరావు | పేజీలు : 8 | వెల : రూ.2-00

GUNTUR VOL-02 ISSUE - 2 CHIEF EDITOR : CHALLA SRINIVASA RAO 18 SATURDAY JANUARY 2025 PAGES : 8 Rs :2-00




# వైజాగ్ స్టీల్‌కు రూ.11,440 కోట్ల సాయం-చారిత్రక నిర్ణయం అన్న చంద్రబాబు

అమరావతి: వైజాగ్ స్టీల్ ప్లాంట్ ను ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రైవేటీకరిస్తామని మూడేళ్లుగా పట్టుబట్టిన కేంద్రం ఎట్టకేలకు వెనక్కి తగ్గింది. ప్రైవేటీకరణ విషయంలో మనసు మార్చుకుంది. ప్లాంట్ యథావిధిగా పనిచేసేందుకు వీలుగా రూ.11440 కోట్లు కేటాయిస్తూ కేంద్రం నిర్ణయం తీసుకుంది. దీంతో ఏపీలో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. కేంద్రం నిర్ణయంపై ఎక్స్ లో సీఎం చంద్రబాబు స్పందించారు. చారిత్రక నిర్ణయం తీసుకున్నారంటూ కేంద్రానికి ధన్యవాదాలు తెలిపారు.ఈ రోజు ఉక్కుతో చెక్కిన ఒక చారిత్రాత్మక ఘట్టం చోటు చేసుకుందంటూ సీఎం చంద్రబాబు ట్వీట్ చేశారు. విశాఖ స్టీల్ ప్లాంట్ కు రూ.11440 కోట్ల సాయంపై కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్ ప్రకటన చేస్తున్న వీడియోనూ ఈ ట్వీట్ కు జత చేశారు. ఎన్‌డిఎ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి కేంద్రం యొక్క స్థిరమైన ప్రయత్నాలకు ప్రతిస్పందనగా వైజాగ్ స్లీట్ ప్లాంట్ కు రూ.11140 కోట్లు కేటాయించారని చంద్రబాబు సంతోషం వ్యక్తం చేశారు.దీనిపై గౌరవ ప్రధాని నరేంద్ర మోడీకి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు చంద్రబాబు తెలిపారు. ఉక్కు కర్మాగారానికి తన అచంచలమైన మద్దతు కోసం మోడీతో పాటు తాను హామీ ఇస్తున్నానన్నారు. వికసిత్ భారత్ -వికసిత్ ఆంధ్రలో భాగంగా దేశ నిర్మాణానికి సంబంధించిన ప్రధాన మంత్రి దూరదృష్టికి ఇది దోహదపడుతుందని హామీ ఇస్తున్నట్లు చంద్రబాబు



తెలిపారు. అలాగే ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, కేంద్ర ఉక్కు మంత్రి కుమారస్వామి మద్ద తుకు ధన్యవాదాలు తెలిపారు.వైజాగ్ స్టీల్ ప్లాంట్ కేవలం కర్మాగారం మాత్రమే కాదని, ఇది ఆంధ్ర ప్రదేశ్ ప్రజల పోరాటాలు, స్ఫూర్తికి స్మారక చిహ్నంగా నిలుస్తుందని చంద్రబాబు తెలిపారు. అందరి హృదయాలలో, ముఖ్యంగా వైజాగ్ ప్రజల హృదయా లలో ప్రత్యేక స్థానాన్ని కలిగి ఉందన్నా రు. ఇది కేవలం ఎన్నికల వాగ్దానం కాదని, ఇది తాము గౌరవించాలని నిశ్చయించుకున్న లోతైన వ్యక్తిగత నిబద్ధత అన్నారు. ఆంధ్రప్రదేశ్‌కి మంచి రోజులు రానున్నాయి.. విశాఖ ఉక్కు, ఆంధ్రుల హక్కు! అంటూ ట్వీట్ ముగించారు.

## విశాఖ ఉక్కు పరిశ్రమకు ప్యాకేజీపై కేంద్రం నుంచి అధికారిక ప్రకటన విడుదల




2వ పేజీలో

అమరావతి: కేంద్ర ప్రభుత్వం విశాఖ ఉక్కు పరిశ్రమ కు భారీ ఉద్దీపన ప్యాకేజి ఇవ్వాలని నిన్నటి కేంద్ర క్యాబినెట్ సమావేశంలో నిర్ణయించడం తెలిసిందే. ఈ క్రమంలో, కేంద్రం ప్రభుత్వం విశాఖ ఉక్కు పరిశ్రమకు ప్యాకేజీపై నేడు అధికారికంగా ప్రకటన చేసింది. కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ దీనికి సంబంధించిన ప్రకటన విడుదల చేశారు. విశాఖ ఉక్కు పరిశ్రమకు కేంద్రం రూ.11,440 కోట్ల ప్యాకేజీ ఇస్తున్నట్టు ఆ ప్రకటనలో పేర్కొన్నారు. ఈ ప్యాకేజీకి కేంద్ర క్యాబినెట్ బేషరతుగా ఆమోదం తెలిపినట్టు అశ్విని వైష్ణవ్ వెల్లడించారు.

## యువతకు ఉద్యోగాలు, పెట్టుబడుల ఆకర్షణే లక్ష్యంగా మంత్రి లోకేశ దావోస్ టూర్!



**ఈ నెల 20 నుంచి 24 వరకు దావోస్‌లో జరిగే వరల్డ్ ఎకనమిక్ ఫోరం సదస్సుకు మంత్రి లోకేశ్**

**ఐదు రోజుల పర్యటనలో 50 మందికిపైగా ప్రముఖులతో సమావేశాలు**

**30 మంది దిగ్గజ పారిశ్రామికవేత్తలతో భేటీ కానున్న మంత్రి లోకేశ్**

అమరావతి: రాష్ట్రంలో యువతకు ఉద్యోగాల కల్పన, భారీ పెట్టుబడుల సాధనే లక్ష్యంగా పెట్టుబడుల టాస్క్ ఫోర్స్ కమిటీ ఛైర్మన్, రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ ఈ నెల 20 నుంచి 24వ తేదీ వరకు దావోస్ లో జరిగే వరల్డ్ ఎకనమిక్ ఫోరం సదస్సుకు హాజరుకానున్నారు. ఐదు రోజులపాటు జరిగే ఈ సదస్సులో వివిధ దేశాలకు చెందిన 50 మందికి పైగా అంబాసిడర్లు, పారిశ్రామికవేత్తలు, పారిశ్రామి కర ంగ పెద్దలతో మంత్రి లోకేశ్ భేటీ కానున్నారు. ప్రత్యేకి ంచి ఏపీ పెవిలియన్ లో ప్రపంచవ్యాప్తంగా పేరెన్నిక గన్న 30 మంది పారిశ్రామికవేత్తలతో ముఖా ముఖి సమావేశమై రాష్ట్రంలో పెట్టుబడులపై చర్చలు జరుపు తారు. వరల్డ్ ఎకనమిక్ ఫోరం వేదికగా విద్యారం గంలో ప్రపంచవ్యాప్తంగా వస్తున్న మార్పులపై విద్యారం గ గవర్నర్ల సమావేశంలో పాల్గొంటారు. ఇంటిలిజెంట్ పరిశ్రమల కోసం మెరుగైన పర్యావరణ వ్యవస్థ నిర్మాణం, అధునాతన యుగంలో ఆర్టిఫిషియల్ ఇంట ెలిజెన్స్ ప్రభావం, జెండర్ పారిటీ స్ప్రింట్ ఛాంపియన్స్ అంశాలపై ప్రముఖులతో నిర్వహించే సమావేశాలకు హాజరవుతారు. నెక్స్ట్ జెన్ ఏఐ, డాటా ఫ్యాక్టరీ, ఏఐ విశ్వవిద్యాలయం ఏర్పాటు అంశాలపై ఎన్ విడియా ప్రతినిధులు, ఏఐ ఫర్ గుడ్ గవర్నెన్స్ పై గూగుల్ సంస్థ ప్రతినిధులతో రౌండ్ టేబుల్ సమావేశాల్లో పాల్గొం టారు. గ్లోబల్ ఎకానమీ స్థితిగతులు-లేబర్ మార్కెట్ పై ఏఐ ట్రాన్స్ ఫర్మేషన్ ప్రభావం అనే అంశంపై వైట్ షీల్డ్ తో,

2వ పేజీలో

## కొత్త ఏడాదిలో కేంద్రం నుంచి అన్నీ మంచి వార్తలే వస్తున్నాయి: గంటా



విశాఖపట్నం: విశాఖ స్టీల్ ప్లాంట్ కు కేంద్రం రూ.11,500 కోట్ల భారీ ప్యాకేజి ప్రకటించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో, విశాఖపట్నం లో టీడీపీ ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు నివాసం వద్ద టీడీపీ కార్యకర్తలు టపాసులు పేల్చి సంబరాలు జరిపారు. గంటా శ్రీనివాసరావు స్పందిస్తూ... కొత్త ఏడాదిలో కేంద్రం నుంచి అన్నీ మంచి వార్తలే వస్తున్నాయని వెల్లడించారు. నగరాభివృద్ధికి రూ.2 లక్షల కోట్ల పనులకు ప్రధాని నరేంద్ర మోదీ శంకుస్థాపన చేశారని, ఇప్పుడు విశాఖ ఉక్కు పరిశ్రమ కోసం రూ.11,500 కోట్లు కేటాయిస్తున్నందుకు ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ ఆపడంలో విజయం సాధించామని తెలిపారు. విశాఖ ఉక్కు పరిశ్రమ ప్రైవేటీకరణ వద్దంటూ గతంలో రాజీనామా కూడా చేశానని గంటా శ్రీనివాసరావు గుర్తు చేశారు. జగన్ ఐదేళ్ల పాలనతో రాష్ట్రం తీవ్రంగా అప్పులపాలైందని, చంద్రబాబు పాలనలో రాష్ట్రం అభివృద్ధి దిశగా దూసుకెళుతోందని వ్యాఖ్యానించారు.

## ఏపీ కేబినెట్ కీలక నిర్ణయాలు..




**అమరావతి,:** 2024-25 ఏడాది ఖరీఫ్ ధాన్యం సేకరణ కోసం అవసరమైన రూ.700 కోట్ల నిధుల్ని ఎన్సీడీసీ నుంచి తీసుకునేందుకు పౌరసరఫరాల కార్పోరేషన్ కుబదిలీ చేసేందుకు కేబినెట్ అనుమతి ఇచ్చింది. ఏపీ ఫెర్రో అల్లాయిస్ ఉత్పత్తిదారుల విద్యుత్ సుంకంలో గతంలో ఇచ్చిన తగ్గింపుల్ని మరో ఆరు నెలలు పొడిగించాలని నిర్ణయించారు. 62 నియోజకవర్గాల్లో 63 అన్న క్యాంటీన్ల ప్రారంభానికి కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. అన్న క్యాంటీన్ల నిర్వహణకు ప్రత్యేక కమిటీలు ఏర్పాటు చేసి మెరుగ్గా ఈ పథకం అమలు చేయాలని నిర్ణయించింది. తోటపల్లి బ్యారేజ్ మీద హైడ్రో విద్యుత్ ప్రాజెక్టు ఏర్పాటుకు అనుమతి ఇచ్చారు.కొపర్తి, ఓర్వకల్లుతో పాటు రాయలసీమలోని పలు గ్రామాల్లో ఇండస్ట్రియల్ కారిడార్ ల అభివృద్ధి కోసం స్టాంప్ డ్యూటీ, రిజిస్ట్రేషన్ ఫీజుల్ని మినహాయిస్తూ కేబినెట్ మరో నిర్ణయం తీసుకుంది. పేదలందరికీ ఇళ్లు కింద గ్రామీణ ప్రాంతాల్లో 3 సెంట్లు, పట్టణాల్లో రెండు సెంట్లు ఇచ్చేందుకు వీలుగా మార్గదర్శకాలు జారీ చేసందుకు కేబినెట్ అనుమతించింది. గతంలో ఏ పథకంలోనూ లబ్దిదారులు రుణాలు పొంది ఉండకూడదని, ఆధార్ కార్డు తప్పనిసరి ఉండాలని వీటికి పరిమితులు పెట్టబోతున్నారు.గతంలో ఇళ్ల నిర్మాణం కోసం ఇచ్చిన లేఅవుట్ లు నివాస యోగ్యంగా లేనందున వాటిని రద్దు చేసి తిరిగి కొత్తగా కేటాయించాలని కేబినెట్ నిర్ణయించింది. కొన్ని లేఅవుట్ లలో కొన్ని ఇళ్లు మాత్రమే కట్టి మిగతా ప్రాంతం ఖాళీగా ఉండటం వంటి కారణాల వల్ల ఇళ్లు కట్టుకోని వారి స్దలాల్ని రద్దు చేసి తిరిగి వేరే చోట ఇల్లు కట్టుకునేందుకు వారికి స్థలం కేటాయించాలని నిర్ణయించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రోత్సాహం ఉన్న సౌర విద్యుత్ యూనిట్లను పెట్టుకునేలా ప్రోత్సహించాలని మరో నిర్ణయం తీసుకున్నారు. ఆక్రమణలకు గురైన అభ్యంతరం లేని స్థలాల్లో పేదలకు నివాస స్థలాల్ని క్రమబద్ధీకరించాలని నిర్ణయించారు.రాష్ట్రంలో ఆదాయ పెంపుకు ఉన్న అవకాశాలపైనా మంత్రి వర్గం ఇవాళ చర్చించింది. వ్యవసాయంతో పాటు అనుబంధ శాఖల్లో ఆదాయం పెంపుపై మంత్రులతో సీఎం చర్చించారు. త్వరలో జరిగే సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ దావోస్ పర్యటన విజయవంతం కావాలని కేబినెట్ శుభాకాంక్షలు తెలిపినట్లు మంత్రి పార్ధసారధి వెల్లడించారు.

## బీసీలు, ఆర్థికంగా అత్యంత వెనుకబడిన కులాలు, కాపుల ఆర్థిక అభివృద్ధి కొరకు రుణ సదుపాయం కల్పిస్తాం

రాయల్ జర్నలిజం(బాపట్ల) జనవరి 17 : స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛత దివాస్ కార్యక్రమాలు ప్రతినెల మూడవ శనివారం జిల్లా వ్యాప్తంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. అభివృద్ధి కార్యక్రమాలపై జిల్లా అధికారులతో స్థానిక కలెక్టరేట్ లో శుక్రవారం ఆయన సమీక్ష నిర్వహించారు. స్వచ్ఛభారత్- స్వచ్ఛత మిషన్ ద్వారా నిర్వహించే కార్యక్రమాలకు రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యతనిస్తుందని కలెక్టర్ చెప్పారు. పర్యావరణ పరిరక్షణ, ప్రజల ఆరోగ్యం లక్ష్యంగా ఈ కార్యక్రమాలు నిర్వహించాలని ప్రభుత్వం ఆదేశించిందన్నారు. ప్రజలు ఆరోగ్యంగా, ఆహ్లాదక రమైన వాతావరణంతో జీవించే అవకాశాలను కల్పించాలని ఉద్దేశించిందన్నారు. ప్రతి నెల ఒక అంశా న్ని ప్రాధాన్యతగా తీసుకొని విస్తృతంగా కార్యక్రమాలను ప్రభుత్వం నిర్వహిస్తు ందన్నారు. ఆ మేరకు జిల్లా యంత్రాంగం, ఎంపీడీవోలు, తహసి ల్దార్లు సమగ్ర ప్రణాళికలు రూపొందించు ుకోవాలన్నారు. ప్రతి నియోజకవర్గ కేంద్రం మండల కేంద్రాలలో ర్యాలీలు మానవహారం ప్రతిజ్ఞ కార్యక్రమాలు చేపట్టాలన్నారు. ప్రజా ప్రతినిధుల భాగస్వామ్యం ఉండేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి మండలంలోనూ ఎంపిక చేసిన సచివాలయం పరిధిలో కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా చెత్తను దహనం చేయ రాదన్నారు. ప్రజలు అధికంగా సంచరించే ప్రాంతాలలో చెత్త లేకుండా పరిశుభ్ర పరచాలని ఆదేశించారు. అక్కడ నుంచి తొలగించిన చెత్తను నిబంధనల మేరకు చెత్త సంపద కేంద్రాలకు పంపాలన్నారు. కుళ్లిపోయే చెత్త, ప్లాస్టిక్ వ్యర్థాలతో వచ్చే చెత్త, ప్రమాదకరమైన చెత్తను వేర్వేరుగా




వేసేలా ప్రజలలో అవగాహన కల్పించాలన్నారు. ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధిం చాలన్నారు. పర్యావరణాన్ని కాపాడుకో డానికి విస్తృతంగా మొక్కలు నాటాలని, వ్యర్థాల తొలగింపు పద్ధతి ప్రకారం చేపట్టాలన్నారు. బీసీలు, ఆర్థికంగా అత్యంత వెనుకబడిన కులాల వారు, కాపుల ఆర్థిక అభివృద్ధి కొరకు రుణ సదుపాయం కల్పిస్తున్నామని కలెక్టర్ చెప్పారు. ఈనెల 20 నుంచి 31వ తేదీ వరకు అభ్యర్థులు ఆన్ లైన్ లో ఓబిఎం ఎంఎస్ వెబ్సైట్ ద్వారా దరఖాస్తులు చేసుకోవాలన్నారు. రణ సదుపాయం పొందగోరే అభ్యర్థులు గ్రామ, వార్డు సచివాలయాలను సంప్రదించాలన్నారు. ప్రభుత్వ కార్యక్రమాలలో అధికారులు విధిగా ప్రోటోకాల్ పాటించా లని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. గవర్నర్ ఆదేశాల మేరకు ప్రభుత్వం జీవో 520 ను విడుదల చేసిందన్నారు. ప్రజా ప్రతినిధుల హోదాలు, వారి అధికారాల ఆధారంగా ప్రోటోకాల్ విధివిధానాలను ప్రభుత్వం ప్రకటిం చిందన్నారు. ప్రోటోకాల్ పాటించకపోతే అధికా రులపై చట్టపరమైన చర్యలు తీసుకోవడానికి అవకాశం ఉంటుందన్నారు. రాష్ట్ర, జిల్లా, మండల, గ్రామ స్థాయిలలో ప్రోటోకాల్ పై అధికా రులకు అవగాహన ఉండాలని, ఉల్లంఘన జరగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వ కార్యక్రమాలు, ఆహ్వాన పత్రికలు, శిలాఫలకాలలో పేర్లు పొందుపరచడంలోనూ ప్రోటోకాల్ విధిగా పాటించాలని ఆయన ఆదేశించారు. ప్రజల సమస్యలపై డి ఆర్ సి లో ప్రజా ప్రతినిధులు ప్రశ్నించిన అంశాలను అధికారులు తక్షణమే పరిష్కరించాలని కలెక్టర్ వెంకట మురళి తెలిపారు. ధాన్యం సేకరణలో బాపట్ల జిల్లా లక్ష్యం మేరకు 50వేల మెట్రిక్ టన్నుల సేకరణ జరిగిందన్నారు. అదనంగా మరో 25 వేల మెట్రిక్ టన్నుల సేకరణకు అనుమతివ్వాలని ప్రభుత్వానికి నివేదిక పంపామన్నారు. వ్యవసాయ కనెక్షన్ల మంజూరులో లక్ష్యాలు చేరుకోవాలన్నారు. వందరోజుల ప్రణాళిక అమలు, పురోగతిపై నివేదిక సిద్ధం చేయాలన్నారు. సాగునీటి కాల్వల పనితీరు, పూడికతీత పనులు, రబీ సీజన్లో నీటి విడుదల, ఎత్తిపోతల పథకాల అమలు తీరుపై సమీక్షించారు. ఉపాధి హామీ పథకం అమలు తీరు, అభివృద్ధి కార్యక్రమాల లక్ష్యాలను చేరుకోవాలని ఆయన పలు సూచనలు చేశారు. ఈ సమావేశంలో జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్, జిల్లా రెవిన్యూ అధికారి జి గంగాధర్ గౌడ్, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అర్జీలను వెనువెంటనే పరిష్కరిస్తే అర్జీ దారులు సంతోషం వ్యక్తపరుస్తారన్నారు

## జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి



రాయల్ జర్నలిజం(బాపట్ల) జనవరి 17 : విభిన్న ప్రతిభావంతుల సమస్యల పరిష్కారంలో అధికారులు సానుకూలంగా స్పందించాలని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి ఆదేశించారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన విభిన్న ప్రతిభావంతుల సమస్యల పరిష్కార కార్యక్రమం శుక్రవారం స్థానిక కలెక్టరేట్ లోని పీజీఆర్ఎస్ హాల్ లో జరిగింది. దివ్యాంగుల నుంచి వచ్చిన అర్జీలను జిల్లా కలెక్టర్ స్వీకరించారు. గతంలో వచ్చిన అర్జీల పరిష్కారంపై ఆరా తీశారు. జిల్లాలో వికలాంగుల సంక్షేమ కార్యాలయం ఏర్పాటుకు ప్రతిపాదన పంపామన్నారు. జిల్లా నలుమూలల నుండి జిల్లా కేంద్రానికి దివ్యాంగులు వచ్చేలా బస్సు సౌకర్యం ఏర్పాటుపై చర్చించారు. దివ్యాంగులు బాపట్లకు వచ్చేలా బస్సు సౌకర్యం ఎందుకు ఏర్పాటు చేయలేదంటూ ఆయన అసహనం వ్యక్తపరిచారు. దివ్యాంగులు అర్జీలు పెట్టి నెల గడిచినా ఎందుకు స్పందించలేదని ఆరా తీశారు. బస్సు సౌకర్యంపై వెంటనే ప్రతిపాదనలు తయారు చేసి ఆర్టీసీ అధికారులకు పంపాలని దివ్యాంగుల సంక్షేమ శాఖ ఏడి ని ఆదేశించారు. ప్రభుత్వం నుంచి అనుమతి రాగానే దివ్యాంగులకు కొత్త పింఛన్ల మంజూరు ప్రక్రియ చేపడతామన్నారు. మంచం పట్టిన వ్యాధిగ్రస్తులకు రూ.15వేలు పింఛను మంజూరు కొరకు గుంటూరు జనరల్ ఆసుపత్రికి తీసుకువెళ్లే బాధ్యత జిల్లా వైద్య శాఖ అధికారిపై ఉందన్నారు. అక్కడ ధ్రువీకరణ పత్రాలు జారీ చేస్తేనే పింఛన్ మంజూరు అవుతుందన్నారు. దివ్యాంగుల సమస్యల ను పరిష్కరించుటకు అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. అర్జీలను వెనువెంటనే పరిష్కరిస్తే అర్జీ దారులు సంతోషం వ్యక్తపరు స్తార న్నారు. వచ్చిన తక్కువ అర్జీలను కూడా పరిష్కరిం చకపోవడం పట్ల అధికారులలో నిర్లిప్తత వ్యక్తమవు తుందన్నారు. అర్జీలను వెంటనే పరిష్కరిం చాలన్నారు. లేనిచో సంబంధిత అధికారులపై చర్యలు తీసుకుం టామని తెలిపారు. దివ్యాంగుల సంక్షేమ శాఖ అధి కారి వారంలో మూడు రోజులపాటు





బాపట్లలో అందుబాటులోనే ఉండి పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ప్రజా సమస్యలపై ఆన్ లైన్ లో వచ్చిన అర్జీలను అధికారులు చూడటం లేదన్నారు. అర్జీల పరిష్కారంపై సంబంధిత అర్జీదా రునికి ఫోన్ చేసి అవగాహన కల్పించాలన్నారు. వారిని సంతృప్తి పరచాలన్నారు. అర్జీలు పునరావృతం గాకుండా చూడాలన్నారు. కిందిస్థాయిలో అర్జీల పరిష్కారంలో నాణ్యత పెంచేందుకు గ్రామ, మండల స్థాయిలలో సిబ్బందికి శిక్షణా తరగతులు ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. కులగణన కింద వచ్చిన అర్జీలను పుర్తి స్థాయిలో పరిష్కరించాలన్నారు. కులగణన అర్జీల స్వీకరణ గడువు ఈనెల 16 నుండి 20 తేదీకి ప్రభుత్వం పొడిగించిందన్నారు. ఈ కార్యక్రమంలో సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్, జిల్లా రెవెన్యూ అధికారి గంగాధర్ గౌడ్, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# గణతంత్ర దినోత్సవ వేడుకలు జరిగే మైదానాన్ని సుందరంగా తీర్చిదిద్దాలి


## జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి



రాయల్ జర్నలిజం(బాపట్ల) జనవరి 17 : గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి చెప్పారు. 76వ గణతంత్ర దినోత్సవం నిర్వహణపై జిల్లా అధికారులతో శుక్రవారం స్థానిక కలెక్టరేట్ లో ప్రత్యేక సమావేశం జరిగింది. గణతంత్ర దినోత్సవం కొరకు పోలీస్ కవాతు మైదానాన్ని సిద్ధం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. పోలీస్ కవాతు నిర్వహించేలా పోలీస్ యంత్రాంగం చర్యలు తీసుకోవాలన్నారు. ఎన్ సి సి క్యాడెట్లు, స్కౌట్స్ విద్యార్థుల ప్రదర్శన నిర్వహణ పోలీసులు పర్యవేక్షించాలన్నారు. వేడుకలు జరిగే మైదానాన్ని సుందరంగా తీర్చిదిద్దాలన్నారు. ముఖ్యంగా వేదిక అలంకరణ ఆర్డిఓ పర్యవేక్షించాలన్నారు. వేడుకలు జరిగే మైదాన ప్రాంతం పరిశుభ్రంగా ఉంచే బాధ్యత మున్సిపల్ కమిషనర్ దేనని చెప్పారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించేలా స్టాల్స్ సిద్ధం చేయాలన్నారు. 11 ప్రభుత్వ శాఖలకు సంబంధించిన స్టాల్స్ ఏర్పాటు చేయాలన్నారు. అభివృద్ధిని చాటి చెప్పేలా 14 శాఖలకు సంబంధించిన శకటాల ప్రదర్శన ఉండాలన్నారు. వేడుకల నేపథ్యంలో సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహ ణకు అధికారులు చర్యలు తీసుకో వాలని కలెక్టర్ అన్నారు. వేడుకలు ఘనంగా నిర్వహిం చడానికి ప్రణాళికలు రూపొ ందించు కోవాల న్నారు. స్వాతంత్ర్య సమరయోధులు, లేదా వారి కుటుంబ సభ్యులు ఉంటే వేడుకలకు ఘనం గా ఆహ్వానిం చాలన్నారు. విద్యుత్ సరఫరాలో ఎలాంటి అంతరాయం లేకుండా చూడాలన్నారు. వేడుకల లో పాల్గొన్న వారికి ఎలాంటి సమ స్యలు తలెత్తకుండా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రమా దాల నివారణకు అగ్నిమాపక వాహ నాలు సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. వైద్య శిబిరం ఏర్పాటు చేయాల న్నారు. అలాగే తాగునీటి సమస్య లేకుండా చూడాలన్నారు. అతిధు లకు గ్యాలరీలు ఏర్పాటు చేసి ఘనం గా ఆహ్వానించాలన్నారు. జిల్లా అభివృద్ధిలో విశేష సేవలు అందించిన ఉద్యోగులకు ఉత్తమ పరిష్కారాలు అందించాలన్నారు. ఎంపిక ప్రక్రియ శరవేగంగా చేపట్టాలన్నారు. రాజభవన్ లో జరిగే వేడుకలలో పరిష్కారాలు అందించడానికి సామాజిక సేవలు, పర్యావరణ పరిరక్షణ కొరకు విశేషంగా కృషి చేస్తున్న వారిని ఎంపిక చేయాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్, అదనపు ఎస్ పి విఠలేశ్వర్ రావు, జిల్లా రెవిన్యూ అధికారి జి గంగాధర్ గౌడ్, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ స్టాండింగ్ కౌన్సిల్ గా "బాపట్ల జిల్లా ప్రెస్ క్లబ్ లీగల్ అడ్వైజర్" కోసూరు లక్ష్మీనారాయణ నియామకం





రాయల్ జర్నలిజం(బాపట్ల) జనవరి 17 : "బాపట్ల జిల్లా ప్రెస్ క్లబ్ లీగల్ అడ్వైజర్" గా కొనసాగుతున్న సీనియర్ జర్నలిస్ట్ మరియు సీనియర్ న్యాయవాది అయినటువంటి కోసూరు లక్ష్మీనారాయణ మున్సిపల్ స్టాండింగ్ కౌన్సిల్ గా గురువారం నియమితుల య్యారు. మున్సిపల్ స్టాండింగ్ కౌన్సిల్ గా నియమితులైన అనతరం శుక్రవారం బాపట్ల శాసన సభ్యులు వేగేశన నరెంద్రవర్మ ను మర్యాదపుర్వకముగా కలిశారు. "బాపట్ల జిల్లా ప్రెస్ క్లబ్ లీగల్ అడ్వైజర్" గా సేవలందిస్తూ మున్సిపల్ స్టాండింగ్ కౌన్సిల్ గా నియమితులైన సందర్బంగా బాపట్ల జిల్లా ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఆయనను పూలమాల శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈసందర్బంగా "బాపట్ల జిల్లా ప్రెస్ క్లబ్" అధ్యక్షులు వేజండ్ల శ్రీనివాసరావు మాట్లాడుతూ ఎంతో సౌమ్యుడు మరియు మృదు స్వభావి అయిన కోసూరు లక్ష్మీనారాయణ మరెన్నో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షిస్తున్నా మన్నారు. అనతరం పలువురు ఆయనను కలిసి శుభాకాంక్షలు తెలిపారు.



ఈ కార్యక్రమంలో బాపట్ల జిల్లా ప్రెస్ క్లబ్ ప్రదాన కార్యదర్శి బత్తుల యజ్ఞే సురేష్, కోశాధికారి బుర్ర ఆంజనేయులు, సహాయ కార్యదర్శి పాలపర్తి రాము, సమాచార కార్యనిర్వాహక కార్యదర్శి లు బండ్రెడ్డి గోపి ,విన్నకోట శ్రీనివాసరావు, రాజా రమేష్, జాన్ వెస్లీ, బొగ్గవరపు శివ, జిడుగు బాల కోటేశ్వరరావు, బండ్రెడ్డి అంకమ్మరావు, తదితర జిల్లా ప్రెస్ క్లబ్ మీడియా మిత్రులు పాల్గొన్నారు.

# 76వ గణతంత్ర దినోత్సవ వేడుకల నిర్వహణకు పటిష్ట ఏర్పాట్లు: జిల్లా కలెక్టర్ షణ్మోహన్



కాకినాడ రాయల్ జర్నలిజంజనవరి 17 : ఈ నెల 26న కాకినాడ పోలీస్ పేరేడ్ గ్రౌండ్ లో జరగనున్న 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలకు పటిష్టమైన విస్తృత ఏర్పాట్లు చేయాలని కాకినాడ జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి అధికారులను ఆదేశించారు. శుక్రవారం కాకినాడ కలెక్టర్ కార్యాలయంలోని వివేకానంద సమావేశ మందిరంలో గణతంత్ర దినోత్సవ సన్నాహక ఏర్పాట్లపై జిల్లా అధికారులతో ఆయన.. జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనాతో కలిసి సమీక్షించారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ షణ్మోహన్ మాట్లాడుతూ ఈ నెల 26వ తేదీ ఉదయం 9.గం.లకు కాకినాడ పోలీస్ పేరేడ్ గ్రౌండ్ లో జరిగే గణతంత్ర దినోత్సవ వేడుకల్లో జాతీయ జెండాను ఆవిష్కరించడం జరుగుతుందన్నారు. ఈ గణతంత్ర దినోత్సవ వేడుకలకు ప్రజా ప్రతినిధులు, అధికారులు, ప్రజలు పాల్గొననున్న దృష్ట్యా పటిష్టమైన బందో బస్తుతో పాటు విస్తృతమైన ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ వేడుకలకు హాజరయ్యే ప్రముఖులతో పాటు ప్రతి ఒక్కరికీ తగిన సీటింగ్ ఏర్పాట్లు, ఇతర అవసరమైన సౌకర్యాలను కల్పించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. పోలీస్ పేరేడ్ ప్రాంగణంలో తగిన త్రాగునీటి వసతి, పారిశుద్ధ్య నిర్వహణ, భారీ కేడింగ్, ట్రాఫిక్ నియంత్రణ తదితర అంశాలపై అవసరమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖల అధికారులను ఆయన ఆదేశించారు. వివిధ శాఖల వారీగా చేయాల్సిన ఏర్పాట్లపై అధికారులతో చర్చించి ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ తగు సూచనలు, ఆదేశాలు జారీ చేశారు. తొలుత డీఆర్వో జె.వెంకటరావు వివిధ శాఖల వారీగా చేపట్టాల్సిన ఏర్పాట్లపై వివరించారు. వాటిలో ముఖ్యంగా పోలీస్ శాఖ తరపున పోలిస్ పేరేడ్ గ్రౌండ్ లోపల వెలుపల చేపట్టవలసిన బందోబస్తు ఏర్పాట్లు, ట్రాఫిక్ నియంత్రణ, పార్కింగ్ వంటి ఏర్పాట్లపై సూచనలు జారీ చేశారు. సమాచార పౌర సంబంధాల శాఖ ద్వారా ముఖ్య అతిథి వారి గణతంత్ర దినోత్సవ సందేశం తయారీ మరియు ప్రచురణతో పాటు సరిపడిన ప్రతులు సిద్ధం చేసి అందరికీ పంపిణీ చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. అదేవిధంగా పటిష్టమైన పబ్లిక్ అడ్రస్ సిస్టం, మీడియా లైవ్ కవరేజ్ కి చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ అభివృద్ధి, సంక్షేమ పథకాలు ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించేందుకు వివిధ శాఖలకు సంబంధించిన శకటాల ప్రదర్శనకు చర్యలు తీసుకోవాలన్నారు. అదే విధంగా ప్రధాన వేదిక అలంకరణ ఇతర ఏర్పాట్లు సహా స్టేడియంలో ఇతర వసతులపై తగిన చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమీషనర్, కాకినాడ రూరల్ తహసీల్దార్ లను ఆదేశించారు. వివిధ శాఖలవారీగా చేయాల్సిన ఏర్పాట్లపై సకాలంలో తగు ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు. సమావేశంలో ఏఆర్ అదనపు ఎస్పీ ఎస్. శ్రీనివాస రావు, వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# విశాఖ ఉక్కు పరిశ్రమకు ప్యాకేజీపై కేంద్రం నుంచి అధికారిక ప్రకటన విడుదల

(మొదటి పేజీ తరువాయి)

**ప్రధాని మోదీకి, కేంద్రానికి ధన్యవాదాలు తెలిపిన కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు**

విశాఖ స్టీల్ ప్లాంట్ కు కేంద్రం ప్యాకేజీ ప్రకటించడం పట్ల కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు హర్షం వ్యక్తం చేశారు. ప్యాకేజీ కేటాయించిన ప్రధాని నరేంద్ర మోదీకి, కేంద్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలుపుకుంటున్నామని వెల్లడించారు. ప్రకటించిన ప్యాకేజీలో... రివైవల్ ప్యాకేజీ కింద రూ.10,300 కోట్లు కేటాయించారని వివరించారు. ఉక్కు పరిశ్రమ నష్టాలను అధిగమించేందుకు ఈ ప్యాకేజీ ఎంతో ఉపయోగపడుతుందని రామ్మోహన్ నాయుడు పేర్కొన్నారు. ఉక్కు పరిశ్రమ పూర్తి స్థాయి ఉత్పాదకతతో లాభాల బాటలో పయనించేందుకు ఈ ప్యాకేజీ దోహదపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఏపీ అభివృద్ధి, రాష్ట్ర ప్రజల ఆకాంక్షలపట్ల కేంద్ర ప్రభుత్వ చిత్తశుద్ధికి ఈ ప్యాకేజీ ఓ నిదర్శనమని రామ్మోహన్ వివరించారు.

# యువతకు ఉద్యోగాలు, పెట్టుబడుల ఆకర్షణే లక్ష్యంగా మంత్రి లోకేశ్ దావోస్ టూర్!

(మొదటి పేజీ తరువాయి)

భవిష్యత్తుపై వాతావరణ ఉద్యమ ప్రభావం అంశంపై స్వానితి ఇనిషియేటివ్ ప్రతినిధులతో, వార్షిక లీడర్ ఫోరమ్ పునరుద్దరణపై నిర్వహించే సమావేశాలకు మంత్రి లోకేశ్ హాజరు కానున్నారు.ఐదు రోజుల సదస్సులో 30 మంది దిగ్గజ పారిశ్రామికవేత్తలతో ముఖాముఖి సమావేశమై ఏపీలో పెట్టుబడులు పెట్టాల్సిందిగా ఆహ్వానిస్తారు. రాష్ట్రంలో పెట్టుబడులకు గల అనుకూలతలు, మెరుగైన పర్యావరణ వ్యవస్థ, ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సహకాల గురించి వారికి వివరిస్తారు. సీఎన్‌బీసీ, టీవీ 18, బిజినెస్ టుడే, ఎకనమిక్ టైమ్స్, బ్లూమ్ బర్గ్, మనీ కంట్రోల్ వంటి ప్రముఖ జాతీయ, అంతర్జాతీయ మీడియా సంస్థల ప్రతినిధులతో ఇంటరాక్టివ్ సెషన్స్ కు హాజరవుతారు. భారత్, డెన్మార్క్ మధ్య గ్రీన్ స్ట్రాటజిక్ పార్టనర్‌షిప్‌ను బలోపేతం చేయడంపై నిర్వహించే సదస్సుతో పాటు కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీ (సీఐఐ) నిర్వహించే కార్యక్రమానికి లోకేశ్ అతిథిగా హాజరు కానున్నారు. రాష్ట్రంలో ప్రజాప్రభుత్వం ఏర్పాటయ్యాక తొలిసారిగా వరల్డ్ ఎకనమిక్ ఫోరమ్ సదస్సులో పాల్గొనేందుకు దావోస్ వెళ్తున్న మంత్రి లోకేశ్ వైపు పారిశ్రామికవర్గాలు ఆసక్తితో ఎదురుచూస్తున్నాయి.

# దివ్యాంగుల సమస్యల పరిష్కార ప్రత్యేక కార్యక్రమంలో మార్పు



రాయల్ జర్నలిజం(బాపట్ల) జనవరి 17 : ప్రతినెల మూడవ శుక్రవారం నిర్వహించే ప్రత్యేక దివ్యాంగుల సమస్యల పరిష్కార కార్యక్రమాన్ని నాల్గొవ శుక్రవారానికి మార్చినట్లు జిల్లా కలెక్టర్ వెంకట మురళి తెలిపారు. గిరిజన ప్రజల సమస్యల పరిష్కార కార్యక్రమంతో పాటు దివ్యాంగుల సమస్యల పరిష్కార కార్యక్రమం కలిపి నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్, జిల్లా రెవెన్యూ అధికారి గంగాధర్ గౌడ్, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

రాయల్ జర్నలిజం
ద్విభాషా దినపత్రిక ROYAL JOURNALISM

# రెవిన్యూ అర్జీల అంశాలను ప్రజలకు పరిష్కారం అయ్యే విధంగా చర్యలు చేపట్టాలి




రాజమహేంద్రవరం,రాయల్ జర్నలిజం: జనవరి 17 : కలక్టరేట్ సమావేశ మందిరంలో శుక్రవారం జిల్లా రెవిన్యూ అధికారులతో జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి, జాయింట్ కలెక్టర్ ఎస్ చిన్న రాముడు, డి ఆర్వో టి సీతారామ మూర్తి, కలక్టరేట్ ఏ వో ఎమ్ డి. ఆలీ లతో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పి ప్రశాంతి మాట్లాడుతూ, ప్రజల నుంచి అర్జీలను స్వీకరించడం లో భాగంగా ఎక్కువ మొత్తంలో రెవిన్యూ పరమైన అంశాలపై అర్జీలను స్వీకరించడం, పరిష్కారం అయ్యే విధంగా చర్యలు చేపట్టాల్సింది ఉందన్నారు. వీటిలో ఎక్కువగా ఐదు కేటగురిలకి చెందిన అర్జీలు ఉన్నాయని వాటిలో మ్యుటేషన్లపై రెవెన్యూ ఫిర్యాదులు : 1079 , రెవెన్యూ రికార్డులలో నమోదుల ఆదాయ సవరణ-879 , ఎస్ ఎల్ ఏ సర్టిఫికేట్ల (రెవెన్యూ) 835, ఆర్ వో ఆర్ డేటాలో దిద్దుబాట్ల కోసం రెవెన్యూ అభ్యర్థన -334 , రెవెన్యూ ఉద్యోగుల సేవా సమస్యలు ఇంక్రిమెంట్ల మంజూరు/ప్రమోషన్ కోసం అభ్యర్థన/మెడికల్ రీయింబర్స్‌మెంట్ మంజూరు కోసం అభ్యర్థన - 319 ఉన్నాయని పేర్కొన్నారు. పలు అర్జీలు పరిష్కరం కొరకు తిరిగి తెరవడం జరిగిందని వాటిలో రెవెన్యూ రికార్డులలో రెవెన్యూ సవరణల నమోదులు-15 , ఉద్యోగులపై ఫిర్యాదుదారులు - 12 , సర్టిఫికెట్ల జారీ జాప్యం 7 ,సేకరించిన భూమికి పరిహారం చెల్లించకపోవడం-8 భూసేకరణపై చర్య -7 ఉన్నాయన్నారు. రెవిన్యూ డివిజన్ అధికారి ప్రతి రోజు కనీసం ఒకసారైనా తహసిల్దార్ వారీగా అర్జీల పరిష్కారం కోసం చేపడుతున్న చర్యలు పై సమీక్ష నిర్వహించాలన్నారు. సీఎంవో , మంత్రులు, రాష్ట్ర స్థాయి లో వస్తున్న అర్జీలను త్వరితగతిన పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ప్రజా సమస్యల పరిష్కార విధానం లో రెవెన్యు అధికారులు పాత్ర కీలకం అన్నారు. జాయింట్ కలెక్టర్ ఎస్ చిన్న రాముడు మాట్లాడుతూ, సమస్య పరిష్కారం కోసం వొచ్చే వారిలో ఎక్కువ మంది పెద్ద వారు రావడం జరుగుతుందని, వారితో ఆప్యాయత తో కూడి వ్యవహరించడం వల్ల సమస్య తీవ్రత తగ్గడం తో పాటు పరిపాలన యంత్రాగం పై గౌరవం కలిగే అవకాశం ఉంటుందన్నారు. సమస్య పరిష్కారం అవుతుందనే నమ్మకం కల్పించడం లో క్షేత్ర స్థాయిలో తహసీల్దార్లు వ్యవహరించే తీరు ముఖ్యం అన్నారు. ఆర్డీవో అధ్వర్యంలో మండల వారీగా ఫిర్యాదులు పరిష్కార విధానం పై ప్రత్యక్ష పర్యవేక్షణ ఉండాలని స్పష్టం చేశారు. ఈ సమావేశం లో జిల్లా రెవిన్యూ అధికారి టి సీతారామ మూర్తి, ఆర్డీవో లు ఆర్ కృష్ణ నాయక్ , రాణి సుస్మిత, ఏవో ఆలీ, తహశీల్దార్లు, కలక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు

# ముస్సిపాలిటీల్లో అభివృద్ధికి అవసరమైన నిధుల మంజూరుకు కృషి

**ఎంపీ పుట్టా మహేష్ కుమార్ వెల్లడి.**

**చింతలపూడి ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్ తో కలిసి సమీక్షించిన ఎంపీ మహేష్ కుమార్.**



ఏలూరు,జనవరి, 17రాయల్ జర్నలిజం ముస్సిపాలిటీల్లో అభివృద్ధి పనులు చేపట్టేందుకు అవసరమైన నిధుల మంజూరుకు తన వంతు కృషి చేస్తానని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ తెలిపారు. ఏలూరు క్యాంపు కార్యాలయంలో చింతలపూడి ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్ తో కలిసి చింతలపూడి, జంగారెడ్డిగూడెం ముస్సిపల్ కమిషనర్లతో ఎంపీ మహేష్ కుమార్ శుక్రవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. చింతలపూడి, జంగారెడ్డిగూడెం ముస్సిపాలిటీల్లో చేపట్టాల్సిన అభివృద్ధి పనులను ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్ ఎంపీ మహేష్ కుమార్ దృష్టికి తీసుకువచ్చారు. రూ.12 కోట్ల ఆదాయం కలిగిన జంగారెడ్డిగూడెం ముస్సిపాలిటీని గ్రేడ్ -2 నుంచి గ్రేడ్ - 1 గా వర్గోన్నతి కల్పించాలని పంపిన నివేదిక ప్రస్తుతం ప్రభుత్వ పరిశీలనలో ఉందని కమిషనర్ కె.వి రమణ ఎంపీ మహేష్ కుమార్ కు వివరించారు. అనంతరం ఎంపీ మహేష్ కుమార్ మాట్లాడుతూ ముస్సిపాలిటీల్లో మౌలిక వసతులు కల్పనకు ఎమ్మెల్యే రోషన్ కుమార్ తో కలిసి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి సాధ్యమైనంత ఎక్కువ నిధులు రాబట్టేందుకు కృషి చేస్తున్నట్లు ఎంపీ పేర్కొన్నారు. జంగారెడ్డిగూడెం ముస్సిపాలిటీలో భూగర్భ మురుగునీటి పారుదల వ్యవస్థ నిర్మాణానికి రూ. 80 కోట్లతో, సెంట్రల్ లైటింగ్, పార్కుల అభివృద్ధి, ఇతరత్రా పనులు చేపట్టేందుకు రూ.50 కోట్లు, చింతలపూడి ముస్సిపాలిటీలో అభివృద్ధి పనులకు రూ.42 కోట్లు, కొయ్యలగూడెం నగర పంచాయతీలో భూగర్భ మురుగునీటి పారుదల వ్యవస్థ నిర్మాణానికి అవసరమైన నిధులు మంజూరు చేయాలని ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపినట్లు ఎంపీ మహేష్ కుమార్ తెలిపారు. రానున్న బడ్జెట్లో నిధులు కేటాయించాలని ప్రభుత్వాన్ని కోరినట్లు ఎంపీ స్పష్టం చేశారు.

# పదోన్నతి పొందిన డ్రైవర్లకు వేతనాలు చెల్లించాలి

ఏలూరు,రాయల్ జర్నలిజంజనవరి 17 : ఏలూరు నగర పాలక సంస్థ ప్రజారోగ్య శాఖ,ఇంజనీరింగ్ శాఖలో పని చేస్తూ హెవీ వెహికల్ డ్రైవర్లుగా పదోన్నతి పొందిన డ్రైవర్లకు పదోన్నతి పొందిన వేతనాలు చెల్లించాలని ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు బండి వెంకటేశ్వరరావు డిమాండ్ చేశారు.శుక్రవారం స్థానిక ఏఐటీయూసీ జిల్లా కార్యాలయం స్ఫూర్తి భవనం నందు జరిగిన విలేకరుల సమావేశంలో బండి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ 2022 మార్చి 30వ తేదీన నగరపాలక సంస్థ ప్రజారోగ్య శాఖలో పనిచేస్తున్న 8, ఇంజనీరింగ్ శాఖలో పనిచేస్తున్న ఒకరికి హెవీ వెహికల్స్ డ్రైవర్లుగా పదోన్నతి ఇవ్వడానికి నగరపాలక సంస్థ ఆమోదం తెలిపిందన్నారు. రవాణా శాఖ,స్టాండింగ్ కౌన్సిల్ తమ అనుమతులు జారీ చేసిన తర్వాత నగరపాలక సంస్థ ఆదేశాలు జారీ చేసిందని, ఆనాటి నుండి నేటి వరకు అనగా 34 నెలలుగా పదోన్నతి పొందిన డ్రైవర్లకు డ్రైవర్ల స్కేల్ ప్రకారం వేతనాలు చెల్లించకుండా, వర్కర్లకు చెల్లించే విధంగా వేతనాలు చెల్లిస్తున్నారని ఆరోపించారు. వార్షిక ఇంక్రిమెంట్లు, అడాక్ ఇంక్రిమెంట్లు ఇవ్వకుండా 9 మంది డ్రైవర్లకు జీతభత్యాలలో లక్షలాది రూపాయలు నష్టం కలిగించారని విమర్శించారు. నగరపాలక సంస్థ మేయర్, కమిషనర్,అదనపు కమిషనర్,కు పలుమార్లు విజ్ఞప్తి చేసినా పెడచెవిని పెట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు.పదోన్నతి పొందిన 9 మంది డ్రైవర్లకు తక్షణం అడాక్ ఇంక్రిమెంట్లు, వార్షిక ఇంక్రిమెంట్లు తక్షణం చెల్లించాలని డిమాండ్ చేశారు.డ్రైవర్ల సమస్య పరిష్కారం కానిపక్షంలో ఫిబ్రవరి మొదటి వారం నుండి ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ప్రత్యక్ష ఆందోళనలు చేపడుతామని హెచ్చరించారు. ది జోనల్ ముస్సిపల్ ఎంప్లాయిస్ యూనియన్ కార్యదర్శి, ఏఐటీయూసీ ఏరియా కార్యదర్శి ఏ అప్పలరాజు మాట్లాడుతూ పదోన్నతి పొందిన డ్రైవర్లకు వర్కర్ల జీతాలు చెల్లిస్తూ వెట్టి చాకిరి చేయించుకుంటున్నారని విమర్శించారు. తోటి డ్రైవర్లకు, పదోన్నతి పొందిన డ్రైవర్లకు వేతనాలలో రూ.25 వేలు వ్యత్యాసం ఉందన్నారు. ఇప్పటికైనా నగరపాలక సంస్థ మేనేజ్మెంట్ స్పందించి పదోన్నతి పొందిన డ్రైవర్లకు వేతనం,వార్షిక ఇంక్రిమెంట్లు, అడాక్ ఇంక్రిమెంట్లు తక్షణం చెల్లించాలని డిమాండ్ చేశారు.ఈ విలేకరుల సమావేశంలో తాడేపల్లి శేఖర్, అంతర్వేది శేఖర్,ఎ.బి. ఆంథోనీ పాల్, పంతం వెంకటేశ్వరరావు,గాడి అప్పారావు, మోదుగు గోవిందు, పాల్గొన్నారు.

# ఏజెన్సీలోని పివిటిజిలకు మంజూరైన గృహాలు సకాలంలో పూర్తిచేయాలి

రంపచోడవరం, రాయల్ జర్నలిజం:జనవరి 17 : ఏజెన్సీలోని పివిటిజిలకు మంజూరైన గృహాలు సకాలంలో పూర్తిచేయాలని రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి కట్టా సింహాచలం సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం స్థానిక ఐటీడీఏ సమావేశపు హాల్లో కేంద్ర ప్రభుత్వం పీఎం జన్మన్ పథకం ద్వారా పివిటీజీ లకు మంజూరైన గృహాలు సకాలంలో పూర్తి చేసే విధంగా వివిధ శాఖలకు సంబంధించిన ఇంజనీర్లతో, గ్రామ సచివాలయాలకు సంబంధించిన ఇంజనీరింగ్ అసిస్టెంట్లతో, ఏడు మండలాలకు సంబంధించిన తాసిల్దార్లతో, ఎంపీడీవోలతో ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి కట్టా సింహాచలం, రంపచోడవరం సబ్ కలెక్టర్ కెఆర్. కల్ప శ్రీ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి సింహాచలం మాట్లాడుతూ ఏజెన్సీ ఏడు మండలాల్లో అన్ని సచివాలయాల పరిధిలో పివిటీజీ లకు మంజురైన పీఎం జన్మన్ పథకం ద్వారా ఒక్కొక్క మండలంలో అదేవిధంగా సచివాలయ పరిధిలో ఎన్ని గృహాలు మంజూరు అయినవి ఇప్పటివరకు ఎన్ని గృహాలకు పనులు ప్రారంభించింది మండలాల వారీగా, సచివాలయాల వారిగా ప్రాజెక్ట్ అధికారి ఆరా తీశారు. టీవీటీజీలకు మంజూరైన గృహాలకు పొజిషన్ సర్టిఫికెట్ కావాల్సి ఉన్న యెడల పొజిషన్ సర్టిఫికెట్లు మంజూరు చేయాలని సంబంధిత అధికారులను ఆయన ఆదేశించారు. మంజూరైన గృహాలకు ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, సర్వేయర్లు కలిసి జాయింట్ సర్వే నిర్వహించాలని ఆయన అన్నారు. పీఎం జన్మన్ పథకం ద్వారా మంజూరైన గృహాలకు ఈనెల 30 నాటికి సర్వే పూర్తి చేయాలని ఆయన అన్నారు. ఏజెన్సీలోని అన్ని సచివాలయాలలో ఇంజనీరింగ్ అసిస్టెంట్లు ఉన్నది లేనిది ఆయన ఆరా తీశారు. పీఎం జన్మన్ పథకం ద్వారా మంజూరైన గృహాలు సకాలంలో పూర్తి చేసే విధంగా అన్ని మండలాల్లో ప్రత్యేక అధికారులను నియమించడం జరుగుతుందని ఆయన అన్నారు. పీఎం జన్మన్ పథకం పనులు పూర్తి చేసే విధంగా ఒక ప్రొఫార్మ్ తయారుచేసి అందజేయడం జరుగుతుందని ఆయన అన్నారు. వై రామవరం మండలం. మారేడుమిల్లి మండలాల్లో పీఎం జన్మన్ పథకం ద్వారా మంజూరైన పూర్తి చేసే విధంగా ప్రత్యేక దృష్టి పెట్టి అదేవిధంగా ఏడు మండలాలకు సంబంధించిన ప్రత్యేక అధికారులు, ఎంపీడీవోలు, తాసిల్దార్లు ఎప్పటికప్పుడు సమావేశాలు ఏర్పాటు చేసుకోవాలని ఆయన అన్నారు. పీఎం జన్మన్ పథకం ద్వారా మంజూరైన గృహాలు ఫిబ్రవరి 15 నాటికి అన్ని మండలాల్లో పనులు ప్రారంభించాలని ఆయన అన్నారు. టీవీటీజి గ్రామాలకు సంబంధించిన జన్మన్ పథకం ద్వారా ఏమైనా పెండింగ్లో ఉన్న కరెంటు పనులు అదేవిధంగా త్రాగునీటి పనులు పూర్తి చేయాలని ఆయన అన్నారు. అన్ని మండలాల్లోని మారుమూల గ్రామాలలో సెల్ఫోన్ టవర్లు మంజూరైనవి ఎక్కడెక్కడ పనులు జరుగుచున్నవి ఇంకా ఎన్ని పనులు పెండింగ్లో ఉన్నవి తదితర విషయాలు ఆయన ఆరా తీశారు. పీఎం జన్మన్ పథకం గృహాలు సగాలను మంజూరు చేసే విధంగా సంబంధిత అధికారులు సిబ్బంది సంబంధిత అధికారుల అనుమతి లేకుండా సెలవులు



పెట్టరాదని ఆయన అన్నారు. రంపచోడవరం సబ్ కలెక్టర్ కల్పశ్రీ మాట్లాడుతూ ప్రధానమంత్రి జన్మాన్ పథకం ద్వారా పివిటిజి లకు మంజూరైన గృహాలకు రెవెన్యూ శాఖ పరంగా నిబంధనల ప్రకారం పొజిషన్ సర్టిఫికెట్లు పరిశీలించి మంజూరు చేయాలని ఆమె అన్నారు. ఈ పథకం పనులు సకాలంలో పూర్తి చేసే విధంగా సంబంధిత తాసిల్దారులు, ఎంపీడీవోలు ఎప్పటికప్పుడు పరిశీలించాలని ఆమె అన్నారు. ఈ సమావేశంలో తాసిల్దార్లు పి.రామకృష్ణ,సిహెచ్ శ్రీనివాసరావు,కె. సూర్యనారాయణ, కె. సత్యనారాయణ, వేణుగోపాల్, బాలాజీ, ఎంపీడీవోలు శ్రీనివాసరావు దొర, రత్నకుమారి, యాదగిరి ఈశ్వరరావు, విశ్వనాథ్, ఇంజనీర్లు ఐ. శ్రీనివాసరావు, గాబ్రియేలు, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు చైతన్య, గౌతమి, పి. వెంకటరమణ, సుబ్బారావు, మల్లికార్జున రావు , అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు, గ్రామ సచివాలయాలకు సంబంధించిన ఇంజనీరింగ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

# నగరంలో ఎక్కడా ట్రాఫిక్ సమస్య ఉత్పన్నం కాకుండా చూడాలి

## అధికారులకు ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి ఆదేశం

ఏలూరు,జనవరి, 17రాయల్ జర్నలిజం గత వైసిపి పాలకులు తమ దుర్మార్గపాలనలో సృష్టించిన సమస్యల చెరనుండి ఏలూరు నియోజకవర్గానికి విముక్తి కల్పించడమే తన ధ్యేయమని ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి వ్యాఖ్యానించారు. ఇదేక్రమంలో ఏలూరు నగరంలో ఎక్కడా ట్రాఫిక్ సమస్య ఉత్పన్నం కాకుండా చూడాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అభివృద్ధి యజ్ఞాన్ని నిరాటంకంగా సాగించేందుకు, సంక్షేమ ఫలాల్ని అర్హులకు అందించేందుకు ఏలూరు నియోజకవర్గ వ్యాప్తంగా విశేష కృషిచేస్తున్నారు ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి.. అదేక్రమంలో ప్రజా సమస్యల పరిష్కారానికి కూడా ప్రత్యేక దృష్టిసారిస్తున్నారు. ఈక్రమంలో నియోజకవర్గంలో దశాబ్దాలకాలంగా అపరిష్కృతంగా నిలిచిపోయిన ప్రధాన సమస్యలకు సైతం పరిష్కారాలు లభించేందుకు మార్గం సుగమం అవుతూ వచ్చింది. దీంతో అనేకమంది ప్రజలు ఆయన్ని కలిసేందుకు,





సమస్యల్ని విన్నవించేందుకు ఆసక్తిచూ పిస్తున్నారు. ఇదేక్రమంలో శుక్రవారం ఏలూరులోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి పలువురు తమ వినతులందించేందుకు క్యూకట్టారు. తనను కలిసేం దుకు వచ్చిన ప్రతిఒక్కర్నీ ఆప్యాయంగా పలకరించిన ఎమ్మెల్యే బడేటి చంటి,,, నేనున్నానంటూ వారికి భరోసా కల్పించారు. అండగా ఉంటానని ధైర్యం చెప్పారు. ఇదేక్రమంలో ఏలూరు పత్తేబాద రైతుబజార్ వద్ద పార్కింగ్ అంశంపై ప్రత్యేక దృష్టిసారించాలని ఏలూరు ట్రాఫిక్ సిఐ ఎస్. లక్ష్మణరావును ఆదేశించారు. నగరంలో ఎక్కడా ట్రాఫిక్ సమస్యల లేకుండా చూడాలని సూచించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బడేటి చంటి మాట్లాడుతూ గత వైసిపి పాలకులు చేసిన అరాచక పాలనతో ఏలూరు నియోజకవర్గంలో అనేక ప్రజా సమస్యలు తిష్టవేశాయన్నారు. వాటన్నింటినీ దశలవారీగా పరిష్కరించేందుకు కృషిచేస్తున్నానని అన్నారు. ప్రజలు కూడా తమ సమస్యలను నేరుగా తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కో - ఆప్షన్ సభ్యులు చోడే వెంకటరత్నం, టిడిపి నాయకులు పెద్ది బోయిన శివ ప్రసాద్ త్రిపర్ణ రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

# ఏటా15 శాతం వృద్ధేలక్ష్యం..

## ఉధ్యాన, ఆక్వా, పాడిపరిశ్రమ అభివృద్ధిపై దృష్టిసారించాలి..

## స్వర్ణాంధ్రప2047 ప్రణాళికలో భాగంగా ఐదేళ్లలో నిర్దేశించిన లక్ష్యసాధన దిశగా అడుగులు: జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి

ఏలూరు,జనవరి, 17రాయల్ జర్నలిజం: జిల్లాలో ఉధ్యాన పంటలు విస్తరణ, ఆక్వారంగం, పాడిపరిశ్రమ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి వ్యవసాయ అనుబంధ రంగాల అధికారు లను ఆదేశించారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్ లో కలెక్టర్ల కాన్ఫరెన్స్ లో నిర్ధేశించిన లక్ష్యాలు, స్వర్ణాంధ్రప2047లో భాగంగా రానున్న ఐదేళ్లలో సాధించే లక్ష్యాలఅమలు, ప్రగతిపై నిర్ధేశించిన కీ ఫెర్మార్మెన్స్ ఇండికేటర్స్ పై సంబంధిత అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్బంగా జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి మాట్లాడుతూ జిల్లాలో పండే ప్రధాన పంటలు, వాటి ఆధారంగా పరిశ్రమల అభివృద్ధి, సాగునీటి వసతి కల్పన, విస్తారంగా ఉన్న భూములకు డ్రిప్ ఇరిగేషన్ వంటివి కల్పించాలన్నారు. ఉధ్యాన పంటల విస్తరణ, ఆక్వారంగం, పాడిపరిశ్రమ అభివృద్ధిపై దృష్టిసారిం చాలన్నారు. అన్నిరంగాల్లో జిల్లా సమగ్ర అభివృద్ధిధ్యే యంగా స్వర్ణాంధ్రప2047 విజన్ ప్రణాళికలో భాగంగా ఐదేళ్ల కాలంలో అభివృద్ధి లక్ష్యాలతో నిర్ధేశించుకున్న లక్ష్యాలను సాధించాలన్నారు. ప్రస్తుత ఆర్ధిక సంవత్సరం లో ఇక రెండు నెలలు మాత్రమే ఉన్నందున అందుకు సంబంధించిన లక్ష్యాలను త్వరితగతిన సాధించాల న్నారు. కలెక్టర్ల కాన్ఫరెన్స్ లో పేర్కొన్న కీ ఫెర్మార్మెన్స్ ఇండికేటర్స్ సంబంధించి నాటినుంచి నేటి వరకు క్షేత్రస్థాయిలో సాధించిన ప్రగతి తీరును కలెక్టర్ ఈ సందర్బంగా సమీక్షించారు. ఆయా లక్ష్యసాధనకు క్షేత్రస్థాయిలో ఏ విధమైన చర్యలు తీసుకున్నదీ అధికారులతో సమీక్షించారు. ప్రతివారం క్షేత్రస్థాయి అధికారులతో కూడా ఈ అంశాలపై మాట్లాడటం జరుగుతుందన్నారు. మార్చి నెలాఖరు నాటికి నూరు శాతం ఈఏడాది లక్ష్యాలను సాధించాలని స్పష్టం చేశారు. సమావేశంలో జిల్లా ఉధ్యాన శాఖ అధికారి ఎస్. రామ్మోహన్, జిల్లా వ్యవసాయశాఖ అధికారి ఎస్ కె. హబీబ్ భాషా, ఏపిఎంఐపి పిడి పివిఎస్ రవికుమార్, జిల్లా మత్స్యశాఖ అధికారి కె.ఎస్.వి. నాగలింగాచార్యులు, పశు సంవర్ధక శాఖ ఇన్ చార్జి జెడి టి. గోవిందరాజు తదితరులు పాల్గొన్నారు.





రాయల్ జర్నలిజం
ద్విభాషా దినపత్రిక ROYAL JOURNALISM

# నూరు రోజుల్లో పరిశుభ్ర జిల్లాగా ఏలూరును తీర్చిదిద్దడమే లక్ష్యం

## మాసానికోక థీమ్ తో 12 మాసాలకు 12 నినాదాలతో కార్యక్రమ నిర్వహణకు చర్యలు




**ఏలూరు,**రాయల్ జర్నలిజం స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివాస్ కింద రానున్న వందరోజుల్లో అత్యంత పరిశుభ్ర జిల్లాగా ఏలూరు జిల్లాను తీర్చిదిద్దేందుకు ప్రత్యేక కార్యాచరణ అమలు చేయాలని జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి అధికారులను ఆదేశించారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్ లో "స్వచ్ఛ ఆంధ్ర %-% స్వచ్ఛ దివాస్" కార్యక్రమం నిర్వహణపై సంబంధిత అధికారులకు కలెక్టర్ వెట్రిసెల్వి దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ ఈ కార్యక్రమం పటిష్టవంతంగా అమలుచేసేందుకు ఆయా శాఖల వారీగా నోడల్ అధికారులను నియమించాలన్నారు. ఏలూరు నగరంలో శనివారం పాత బస్టాండు ప్రాంతంలో స్వచ్ఛ ఆంధ్రా-స్వచ్ఛ దివాస్ కార్యక్రమ నిర్వహణకు పటిష్టమైన ఏర్పాట్లు చేయాలని మున్సిపల్ కమీషనరును కలెక్టర్ ఆదేశించారు. కార్యక్రమంలో భాగంగా శ్రమదానం, మానవహారం, ప్రతిజ్ఞ, ఆయా ప్రాంతాల్లోని పరిసరాలను పరిశుభ్రం చేయడం వంటి కార్యక్రమాలు పెద్దఎత్తున చేపట్టాలన్నారు. ఈసమయంలో ఆయా ప్రాంతాల్లో ట్రాఫిక్ కు ఇబ్బంది లేకుండా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈకార్యక్రమాల్లో స్థానికులను, కళాశాల విద్యార్థులను, వాకర్స్ అసోషియేషన్స్ లను, స్వచ్ఛంధ సంస్థలను, ప్రజాప్రతినిధులను పెద్దఎత్తున భాగస్వామ్యం చేయాలన్నారు. ప్లాస్టిక్ వినియోగ నియంత్రణకు అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. నగరంలోని హాకర్స్, ఇతర ఆహార పదార్ధాల విక్రయాలకు సంబంధించిన షాపులను హెల్త్ ఇన్స్పెక్టర్లతో గుర్తించి వాటిలో ఆహార పదార్ధాలు హ్యాండ్లింగ్ పరిశుభ్రత పాటించడం వంటి అంశాలను పరిగణలోకి తీసుకొని ఆయా షాపులకు ఒకటి నుంచి పది వరకు ర్యాంకులను ఇవ్వాలన్నారు. చెత్తతీసివేసిన కూడల్లో తిరిగి చెత్తవేసేందుకు వీలులేని విధంగా ఆపరిసరాలను అత్యంత పరిశుభ్రంగా ఉంచేందుకు శాశ్వత పరిష్కార చర్యలు తీసుకోవాలన్నారు. ముఖ్యంగా మార్కెట్, బస్టాండు, రైల్వేస్టేషన్ తదితర పరిసరాలు పరిశుభ్రతతో ఉండేలా పటిష్టమైన చర్యలు తీసుకోవాలన్నారు. వీలైన చోట్లా మొక్కలను నాటేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. సమావేశంలో జెడ్పి సిఇఓ కె. సుబ్బారావు, నగరపాలక కమీషనరు ఎ. భానుప్రతాప్, డిపిఓ కె. అనురాధ, డిఇఓ వెంకటలక్ష్మమ్మ, ఇన్ చార్జి ఉపరవాణా కమీషనరు కెఎస్ఎంవి కృష్ణారావు, ఆర్ టిసి పిఆర్వో నరసింహారావు, తదితరులు పాల్గొన్నారు.

# అధిక లోడ్ వాహనాల్లో ప్రయాణాలు వద్దు



**పార్వతీపురం**రాయల్ జర్నలిజం:అధిక లోడ్ వాహనాల్లో ప్రయాణాలు వద్దని మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ఎం శశి కుమార్ విజ్ఞప్తి చేశారు. జాతీయ భద్రతా మాసోత్సవాలు లో భాగంగా సంక్రాంతికి సొంత ఊర్లకు విచ్చేసిన ప్రజల తిరుగు ప్రయాణంలో ఉన్నవారికి శుక్రవారం పార్వతీపురం రవాణా శాఖ అధికారులు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. గమ్య స్థానాలను తొందరగా చేరుకోవాలనే ఉద్దేశంతో



అధిక ప్రయాణికులతో వెళ్తున్న ఆటోలు, మ్యాక్సీ క్యాబ్ లు, ఇతర వాహనాలలో ప్రయాణించరాదని కోరారు. హెల్మెట్ లేకుండా ద్విచక్ర వాహనాలు నడుపరాదని ఆయన అన్నారు. ఇద్దరు కంటే ఎక్కువ మందితో ద్విచక్ర వాహనం నడపరారని ఆయన పేర్కొన్నారు. వాహనాలను అధిక వేగంతో నడుపరాదని అధికారులు సూచించారు. కుటుంబ భద్రత గుర్తు పెట్టుకోవాలని ఆయన చెప్పారు. రహదారి సురక్షిత నిబంధనలు పాటించాలని ఆయన కోరారు. ప్రతి క్షణం జాగరూకతతో ఉండాలని, ప్రాణాలు అమూల్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో సహాయ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ఎ వర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# నిరుద్యోగ యువత పీఎం ఇంటర్న్ షిప్‌ను సద్వినియోగం చేసుకోవాలి

## 21 లోగా ఆన్ లైన్ నందు నమోదు కావాలి

## జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్



**పార్వతీపురం**రాయల్ జర్నలిజం:కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా అమలుచేస్తున్న పీఎం ఇంటర్న్ షిప్ పథకాన్ని జిల్లాలోని నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ పిలుపునిచ్చారు. ఈ మేరకు శుక్రవారం ఆయన ఒక ప్రకటన జారీచేశారు. ప్రతి ఇంటర్న్ కు 12 మాసాల పాటు శిక్షణ ఇస్తూ, నెలవారీ సహాయం కింద రూ.4,500 లు, పరిశ్రమల ద్వారా రూ.500 లు,సంఘటనల కోసం రూ.6,000లు వన్-టైమ్ గ్రాంట్ మంజూరుచేయడం జరుగుతుందని అన్నారు. అలాగే శిక్షణ కాలంలో ప్రధాన మంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన మరియు ప్రధాన మంత్రి సురక్ష బీమా యోజన కింద బీమా కవరేజీ వర్తిస్తుందని తెలిపారు. ఇంటర్న్ షిప్ అనంతరం ప్రతిష్టాత్మకమైన కంపెనీలలో ఉపాధి అవకాశం కల్పించడం జరుగుతుందని అన్నారు. ఆసక్తి గల అభ్యర్థులు ఈ నెల 21లోగా https://pminternship.mca.gov.in/login/ లింకులో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని చెప్పారు. పదవ తరగతి,ఇంటర్, ఐటిఐ, పాలిటెక్నిక్, డిగ్రీ , బీటెక్ తదితర అభ్యర్థులు దరఖాస్తులు చేసుకోవచ్చని పేర్కొన్నారు. మరిన్ని వివరాలకు 96769 65949, 99888 53335 నెంబర్లను ఫోన్ చేసి సంప్రదించవచ్చని కలెక్టర్ ఆ ప్రకటనలో వివరించారు.

# ప్రతి మూడవ శనివారం స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివాస్

**పార్వతీపురం,**రాయల్ జర్నలిజం ప్రతి మూడవ శనివారం "స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివాస్" కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఏ శ్యామ్ ప్రసాద్ తెలిపారు. దేశంలోనే అత్యంత పరిశుభ్ర రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ ను తీర్చిదిద్దాలనే లక్ష్యంతో నెలలో ఒక శనివారం "స్వచ్ఛత" కోసం అంకితం కావాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పిలుపు మేరకు ప్రతి నెలలో మూడవ శనివారం "స్వచ్ఛ ఆంధ్ర %-% స్వచ్ఛ దివాస్" కార్యక్రమాన్ని భారీ స్థాయిలో నిర్వహించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందని ఆయన తెలిపారు. ఈ నెల 18వ తేదీన కడప జిల్లా మైదుకూరులో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కార్యక్రమాన్ని ప్రారంభిస్తారని ఆయన చెప్పారు. జిల్లా స్థాయి నుండి గ్రామ స్థాయి వరకు అధికారులు, సిబ్బంది అంకిత భావంతో భాగస్వామ్యులు కావాలని ఆయన విజ్ఞప్తి చేశారు. "స్వచ్ఛ ఆంధ్ర %-% స్వచ్ఛ దివాస్" కార్యక్రమంపై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ శుక్రవారం వీడియో కాన్ఫరెన్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్యక్రమ నిర్వహణకు సంబందించిన మార్గదర్శకాలను ప్రభుత్వం విడుదల చేసిందని, మార్గదర్శకాలకు అనుగుణంగా కార్యక్రమాన్ని క్షేత్ర స్థాయిలో విజయవంతంగా నిర్వహించేందుకు తగిన శ్రద్ధ చూపాలన్నారు. పర్యావరణ పరిరక్షణ అంశంలో సామాజిక భాగస్వామ్యం (కమ్యునిటీ ఎంగేజ్ మెంట్) ను ప్రోత్సహించడం, పరిశుభ్రమైన వాతావరణం ద్వారా ప్రజారోగ్య పరిరక్షణ, పర్యావరణంపై కాలుష్య ప్రభావాన్ని తగ్గించడం, పర్యాటకులు, యాత్రికులు, పెట్టుబడిదారులను మరింత ఆహ్వానించే విధంగా ఆహ్లాదకరమైన వాతావరణాన్ని కల్పించడం, ఆర్థిక ప్రయోజనాలను మెరుగుపర్చడం, పిల్లలు, భవిష్యత్ తరాల వారికి పర్యావరణ పరిశుభ్రతపై అవగాహన కల్పించడం అనే లక్ష్యాలతో కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన వివరించారు. మార్గదర్శకాలకు అనుగుణంగా కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు ప్రజాప్రతినిధులను, అన్ని వర్గాల ప్రజలను పెద్ద ఎత్తున భాగస్వామ్యులను చేయాలని ఆయన కోరారు. పంచాయితీరాజ్ - గ్రామీణాభివృద్ధి శాఖ, పురపాలక - పట్టణాభివృద్ధి శాఖలు కీలక భూమిక పోషించాల్సి ఉందని, అందుకు తగిన విధంగా ఆయా శాఖల అధికారులు కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించే అంశంపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆయన సూచించారు. కార్యక్రమంపై ప్రజల్లో పెద్ద ఎత్తున అవగాహన కల్పించాలని, ప్రజల భాగస్వామ్యంతో మానవ హారాన్ని నిర్వహించాలని ఆయన కోరారు. ప్రతి అంశాన్ని యాప్ లో అప్ లోడ్ చేయాలని ఆయన ఆదేశించారు. శనివారం స్వచ్ఛ ఆంధ్ర %-% స్వచ్ఛ దివాస్ కార్యక్రమం నిర్వహణ చేసిన అనంతరం, అపారిశుధ్య ప్రదేశాలను గుర్తించాలని ఆయన సూచించారు. చెత్త కుప్పల తొలగింపు, తాగు నీటి వసతుల క్లోరినేషన్, మురుగు కాలువలు శుభ్రం చేయడం, చెరువుల వద్ద చెత్త లేకుండా చూడటం, సామాజిక మరుగుదొడ్లను గుర్తించడం - ఉపయోగంలోకి తీసుకురావడం, ఇంటింటా తడిచెత్త - పొడిచెత్త ప్రక్రియ కొనసాగించడం, కార్యాలయాలు పరిశుభ్రంగా ఉంచడం వంటి అంశాలను చేపట్టాలని ఆయన ఆదేశించారు. దోమలు నివారణకు ఆయిల్ బాల్ వినియోగించడం, మురుగునీరు నిల్వ లేకుండా చూడటంపై దృష్టి సారించాల్సిన అవసరం ఉందని ఆయన చెప్పారు. ఉపాధి హామీ పథకం క్రింద చెరువులను బాగు చేయడం, ఇంకుడు గుంతలు ఏర్పాటు చేయడం తదితర కార్యక్రమాలు చేపట్టవచ్చని ఆయన అన్నారు. అన్ని గ్రామ పంచాయతీలు బహిరంగ మలవిసర్జన రహిత పంచాయతీలుగా మారాలని ఆయన స్పష్టం చేశారు.




**నెలకు ఒక థీమ్:**ఈ నెల 18వ తేది నుండి వచ్చే 12 నెలల పాటు నెలకు ఒక థీమ్ తో కార్యక్రమాన్ని నిర్వహించేందుకు చర్యలు చేపట్టడం జరిగిందని జిల్లా కలెక్టర్ తెలిపారు. జనవరి మాసంలో "న్యూ ఇయర్ - క్లీన్ స్టార్" థీమ్ తోను, ఫిబ్రవరి మాసంలో "సోర్సు - రిసోర్సు" , మార్చిలో "అవాయిడ్ సింగిల్ యూజ్ ప్లాస్టిక్స్ %-% ప్రమోట్ రీయూజబుల్స్", ఏప్రిల్ లో "ఇ-చెక్, మే లో "నీరు-మీరు", జూన్ లో "బీట్ ది హీట్", జులై లో "ఎండింగ్ ప్లాస్టిక్ పొల్యూషన్", ఆగస్టు లో "మాన్ సూన్ హైజినిక్", సెప్టెంబరు లో "గ్రీన్ ఏ.పి", అక్టోబరులో "క్లీన్ ఎయిర్", నవంబరులో "పర్సనల్ అండ్ కమ్యునిటీ హైజిన్", డిశంబరు మాసంలో "ఆపర్చునిటీస్ ఇన్ ఎన్విరాన్మెంట్" థీమ్ లతో కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా గ్రామ పంచాయతీ అధికారి తమర్భ కొండలరావు, జిల్లా విద్యా శాఖ అధికారి ఎన్ తిరుపతి నాయుడు, గ్రామ, వార్డు సచివాలయాల నోడల్ అధికారి బి రామ్ గోపాల్,తదితరులు పాల్గొన్నారు.

# నెలలో ఒకరోజు స్వచ్ఛత కార్యక్రమాలు

## ప్రతి మూడో శనివారం స్వచ్ఛాంధ్ర - స్వచ్ఛత దివస్

## ప్రజా భాగస్వామ్యంతో పరిశుభ్రమైన, స్వచ్ఛ జిల్లాగా రూపొందించడమే లక్ష్యం

## జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామాలు, వార్డుల్లో పరిశుభ్రత కార్యక్రమాలు

## జిల్లా కలెక్టర్ డా.బి.ఆర్.అంబేద్కర్ వెల్లడి

**విజయనగరం,**రాయల్ జర్నలిజంప్రతి నెలలో మూడో శనివారం స్వచ్ఛాంధ్ర - స్వచ్ఛత దినోత్సవంగా చేపట్టాలని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎన్.చంద్రబాబునాయుడు ఇచ్చిన పిలుపు మేరకు జిల్లాలో అన్ని గ్రామాలు, వార్డుల్లో శనివారం పరిసరాల పరిశుభ్రత కార్యక్రమాలు చేపట్టనున్నట్టు జిల్లా కలెక్టర్ డా.బి.ఆర్.అంబేద్కర్ వెల్లడించారు. జిల్లా వ్యాప్తంగా అన్నివర్గాల ప్రజలను భాగస్వాములను చేస్తూ పరిశుభ్రమైన, స్వచ్ఛ జిల్లాగా రూపొందించడంలో భాగంగా జిల్లా కేంద్రంలోను, అన్ని నియోజకవర్గాల్లో కార్యక్రమాలను చేపడతామని వెల్లడించారు. ఇకపై ప్రతి నెలా మూడో శనివారం స్వచ్ఛత దినోత్సవంగా పాటించి స్వచ్ఛతకు సంబంధించి ఒక్కో నెల ఒక్కో అంశంపై కార్యక్రమాలు చేపడతామన్నారు. జిల్లా ప్రజలంతా ఒక రోజు స్వచ్ఛత కార్యక్రమాలకు కేటాయించాలని పరిశుభ్రమైన జిల్లాగా తీర్చిదిద్దేందుకు ప్రతిఒక్కరూ తమ వంతు సహకారం అందించాలని కోరారు. జిల్లా కేంద్రంలో రాష్ట్ర మంత్రి కొండపల్లి శ్రీనివాస్ శనివారం పరిసరాల పరిశుభ్రత కార్యక్రమాన్ని ప్రారంభిస్తారని, ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో ఆయా శాసనసభ్యుల ఆధ్వర్యంలో పరిశుభ్రతపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తారని పేర్కొన్నారు. వేపాడ మండల కేంద్రం నుంచి జిల్లా అధికారులు, తహశీల్దార్‌లు, ఎంపిడిఓలు,



మునిసిపల్ కమిషనర్లతో కలెక్టర్ శుక్రవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి స్వచ్ఛత దివస్ నిర్వహణపై సూచనలు చేశారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాల ఆవరణలను శుభ్రపరిచే కార్యక్రమాన్ని ఆయా కార్యాలయాల ఉన్నతాధికారుల ఆధ్వర్యంలో చేపట్టాలని ఇందులో ఆయా కార్యాలయాల సిబ్బంది అంతా పాల్గొనాలని కలెక్టర్ ఆదేశించారు. స్వచ్ఛత కార్యక్రమాల నిర్వహణకు ప్రతి ప్రభుత్వ శాఖకు ఒక నోడల్ అధికారిని నియమించుకోవాలని కలెక్టర్ చెప్పారు. వారే తమ శాఖకు సంబంధించి ఈ కార్యక్రమాలను సమన్వయం చేసుకోవలసి వుంటుందన్నారు.స్వచ్ఛత కార్యక్రమాలపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు అన్నిప్రాంతాల్లో ర్యాలీలు, మానవహారాలు, ప్రతిజ్ఞ వంటి కార్యక్రమాలు చేపట్టాలన్నారు. విద్యార్థులు, స్వయంశక్తి మహిళలు, స్వచ్ఛంద సంస్థలు, ప్రజా ప్రతినిధులు తదితర అన్నివర్గాల భాగస్వాములయ్యేలా ఆయా మండలాల తహశీల్దార్లు, ఎంపిడిఓలు, మునిసిపల్ కమిషనర్‌లు కార్యక్రమాలను రూపొందించాలన్నారు.దేశంలోనే పరిశుభ్రమైన రాష్ట్రంగా రూపొందించడంలో భాగంగా బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేయడం వంటి చర్యలకు పాల్పడకుండా ప్రజల్లో అవగాహన కల్పించాల్సి వుందన్నారు. రానున్న రోజుల్లో స్వచ్ఛ దినోత్సవంపై పెద్ద ఎత్తున అవగాహన కార్యక్రమాలను చేపడతామన్నారు.పట్టణ ప్రాంతాల్లో పరిశుభ్రత కార్యక్రమాలపై విజయనగరం కమిషనర్ పి.నల్లనయ్య వివరించారు. శనివారం ఉదయం నగరంలోని కోట వద్ద పరిశుభ్రతపై మానవహారం నిర్వహిస్తున్నామని చెప్పారు.గ్రామీణ ప్రాంతాల్లో పరిశుభ్రత కార్యక్రమాలపై డి.ఆర్.డి.ఏ. ప్రాజెక్టు డైరక్టర్ ఏ.కళ్యాణచక్రవర్తి వివరించారు. జిల్లా రెవిన్యూ అధికారి ఎస్.శ్రీనివాసమూర్తి, జెడ్పీ సిఇఓ బి.వి.సత్యనారాయణ, సిపిఓ బాలాజీ, అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

ROYAL JOURNALISM

# ఏపీలో సంక్రాంతికి ఏరులై పారిన మద్యం.. ఎన్ని వందల కోట్లు తాగేశారంటే?



అమరావతి : సంక్రాంతి సందర్భంగా ఆంధ్రప్రదేశ్‌లో మందుబాబులు పండగ చేసుకున్నారు. సంక్రాంతి మూడు రోజుల్లో ఏపీ వ్యాప్తంగా మద్యం ఏరులై పారింది. భోగి, సంక్రాంతి, కనుమ మూడు రోజుల్లోనే ఏకంగా రూ.400 కోట్ల విలువైన మద్యం తాగేసినట్లు అధికారులు అంచనా వేస్తున్నారు. ఇక చివరి రెండు రోజుల్లోనే రూ.300 కోట్ల మద్యం విక్రయాలు జరిగినట్లు మద్యం దుకాణ యజమానులు చెబుతున్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా.. ఈసారి రికార్డు స్థాయిలో మద్యం అమ్మకాలు జరిగినట్లు పేర్కొంటున్నారు. సంక్రాంతి పండగకు ఏపీలో మందుబాబులు తగ్గేదే లే అన్నట్లుగా తాగేశారు. పండగ జరిగిన మూడు రోజుల్లో రాష్ట్రవ్యాప్తంగా దాదాపు రూ. 400 కోట్ల విలువైన మద్యం అమ్ముడైనట్లు సంబంధిత వర్గాలు పేర్కొన్నాయి. భోగి పండగ రోజు రూ.100 కోట్ల మద్యం అమ్మకాలు జరగ్గా.. ఇక సంక్రాంతి, కనుమ రోజుల్లో అయితే రోజుకు రూ. 150 కోట్ల చొప్పున మద్యం విక్రయాలు జరిగినట్లు లెక్కలు వేస్తున్నారు. ఇది సాధారణం కంటే రూ.160 కోట్లు అధికం అని తెలు స్తోంది. సాధారణంగా ఆంధ్రప్రదేశ్‌లో నిత్యం రూ.80 కోట్ల విలువైన మద్యం అమ్మకాలు జరుగుతాయి. కానీ పండగ మూడు రోజుల్లో అదనంగా రూ.160 కోట్ల మద్యం అమ్ముడైనట్లు తెలుస్తోంది. భోగి రోజున మద్యం లైసెన్స్‌దారులు రూ.210 కోట్ల మద్యం కొనుగోలు చేయగా.. గురువారం రూ. 220 కోట్ల మద్యం తీసుకువచ్చారు.అయితే సంక్రాంతి పండగ కోసం తెచ్చుకున్న సరుకు దాదాపుగా ఖాళీ అయిపోవడంతో.. గురువారం రోజున లిక్కర్ షాప్ ఓనర్లు భారీగా మద్యం కొనుగోలు చేయాల్సిన పరిస్థితి నెలకొంది. ఇక ఈనెల 10వ తేదీ నుంచి 15వ తేదీ వరకు చూస్తే 7 లక్షల కేసుల మద్యం.. 2.30 లక్షల కేసుల బీర్లు అమ్ముడయ్యాయి. ఇక ఈ 6 రోజుల్లో మద్యం అమ్మకాలు సగటు కంటే లక్ష కేసుల మద్యం, దాదాపు 30 వేల కేసుల బీర్లు అధికం అని పేర్కొంటున్నారు. అయితే గతంలో ఎప్పుడూ సంక్రాంతి పండగకు ఈ స్థాయి అమ్మకాలు నమోదు కాలేదని ఏపీ ఎక్సైజ్ శాఖ వర్గాలు చెబుతున్నాయి.అయితే రాష్ట్రంలో ప్రభుత్వం మారడం.. మద్యం ధరలు తగ్గించడం, నాణ్యమైన మద్యం సరఫరా వంటి కారణాలు ఏపీలో సంక్రాంతి పండగకు మద్యం అమ్మకాల్లో పెరుగుదలను నమోదు చేశాయనే వాదనలు వినిపిస్తున్నాయి. ఇక ఈసారి కోడి పందేల బరులు కూడా భారీగా పెరగడం మద్యం అమ్మకాలను మరో స్థాయికి తీసుకెళ్లాయని పేర్కొంటున్నారు. ఇతర రాష్ట్రాల నుంచి నాన్ డ్యూటీ పెయిడ్ లిక్కర్ రాకుండా ఎక్సైజ్ శాఖ పటిష్ట చర్యలు తీసుకోవడంతో మద్యం అమ్మకాలు భారీగా పెరిగినట్లు చెబుతున్నారు. సాధారణంగా న్యూ ఇయర్ సందర్భంగా.. ప్రతీ ఏడాది మద్యం అమ్మకాలు ఆ ఒక్కరోజు భారీగా ఉంటాయి. ఇక ఈసారి న్యూ ఇయర్ వేడుకల సందర్భంగా.. డిసెంబర్ 31వ తేదీన ఒక్కరోజే ఏపీలో రూ.200 కోట్ల మద్యం తాగేశారు. 2.5 లక్షల కేసుల మద్యం, 70 వేల కేసుల బీర్లు అమ్ముడైనట్లు ఏపీ ఎక్సైజ్ శాఖ తెలిపింది.

## ఇద్దరు పిల్లలు ఉంటేనే పోటీ.. సర్పంచ్, ఎంపీటీసీ ఎన్నికలకు కొత్త చట్టం, సీఎం చంద్రబాబు ప్రకటన!

అమరావతి : జనాభా పెంపుపై సీఎం చంద్రబాబు మరోసారి కీలక వ్యాఖ్యలు చేశారు. జనాభా పెంచేందుకు ప్రజలకు ప్రోత్సాహకా లు ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ క్రమంలోనే సర్పంచ్, ఎంపీటీసీ ఎన్నికల్లో పోటీ చేసేందుకు కనీసం ఇద్దరు పిల్లలు ఉండాలనే నిబంధనను తీసుకువచ్చేందుకు కృషి చేస్తున్నట్లు వెల్లడించారు. దీని కోసం చట్టంలో మార్పులు చేయనున్నట్లు తెలిపారు. ఇప్పటి నుంచే చర్యలు చేపట్టకపోతే రానున్న రోజుల్లో జనాభా తగ్గిపోయే ప్రమాదం ఉందని సీఎం చంద్రబాబు హెచ్చరించారు. ఆంధ్రప్రదే శ్‌లో స్థానిక సంస్థల్లో పోటీ చేసేందుకు అర్హతలను మార్చుతామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రకటించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేయాలంటే.. కనీసం ఇద్దరు పిల్లలు ఉంటేనే అర్హత కల్పించేలా కొత్త చట్టం తీసుకువస్తామని తెలిపారు. ఇక నుంచి రాష్ట్రంలో ప్రభుత్వం ఏ పథకం అమలు చేయాలన్నా కుటుంబం ఎంత పరిమాణం ఉంటుంది అనేది ప్రామాణికంగా తీసుకుంటామని సీఎం స్పష్టం చేశారు. జనాభా ఒకప్పుడు భారం అని.. కానీ ఇప్పుడు అది ఆస్తి అని తేల్చి చెప్పారు. భవిష్యత్‌లో రాష్ట్రంలో జనాభా తగ్గే అవకాశాలు ఉన్నాయని.. అయితే ఇది చాలా ప్రమాదకరమని ముఖ్యమంత్రి వెల్లడించారు.రాష్ట్రంలో జనాభా పెంచేందుకు.. కనీసం ఇద్దరు పిల్లలు ఉంటేనే స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసే అర్హతకు సంబంధించిన చట్టం తెస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. ఇంతకుముందు జనాభాను నియంత్రించాలని ప్రోత్సా హకాలు ఇచ్చేవాళ్లమని పేర్కొన్న చంద్రబాబు.. ఇప్పుడు జనాభా పెంచేందుకు ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలిపారు. గతంలో ఒక కుటుంబంలో ఐదుగురు సభ్యులు ఉంటే గరిష్ఠంగా 25 కిలోల బియ్యం ఇచ్చేవాళ్లమని.. అంతకంటే ఎక్కువ ఉన్నా.. 25 కిలోలకు మించి ఇచ్చేవాళ్లం కాదని పేర్కొన్నారు. అంతేకాకుండా ఎన్నికల్లో పోటీ చేయాలంటే ఇద్దరి కంటే ఎక్కువమంది పిల్లలు ఉంటే అనర్హులుగా గుర్తిస్తూ చట్టం తెచ్చామని గుర్తు చేశారు.అయితే అదం తా అప్పటి పరిస్థితి అని.. కానీ ఇప్పుడు జనాభా పెంచాలని. అం దుకే ఇప్పుడు కనీసం ఇద్దరు పిల్లలు ఉంటేనే స్థానిక సంస్థల్లో పోటీ చేసేందుకు అర్హత కల్పిస్తామని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. ఆంధ్రప్రదేశ్ జనా భా 2026లో 5.38 కోట్లు ఉంటుందని అంచనాలు ఉన్నాయని పేర్కొన్న చంద్రబాబు.. 2031 వరకు ఆ సంఖ్య 5.42 కోట్లకు పెరుగుతుందని.. ఆ తర్వాత 2036లో 5.44 కోట్లకు చేరుతుందని చెప్పారు. అయితే 2041లో మాత్రం ఏపీ జనాభా 5.42 కోట్లకు తగ్గిపోయి.. అక్కడి నుంచి క్రమంగా తగ్గుతూ 2051 నాటికి 5.41 కోట్లకు చేరుతుందని చంద్రబాబు తెలిపారు.ఇక 2026లో రాష్ట్రంలో ఒక జంటకు సగటున 1.51 మంది జన్మిస్తే (టోటల్ ఫెర్టిలిటీ రేట్-టీఎఫ్ఆర్).. అదే 2051 నాటికి 1.07కి తగ్గిపోతుందని అంచనాలు చెబుతున్నాయని చంద్రబాబు గణాంకాలు వివరించారు. ఇది చాలా ప్రమాదకరం అని.. ఒక జంటకు సగటున 2.1 మంది పిల్లలు జన్మిస్తేనే.. జనాభా స్థిరంగా ఉంటుందని తెలిపారు. మనకు జనాభానే ఆస్తి అని తెలిపిన చంద్రబాబు.. సంపాదన మీద పడి జనాభా పెంచడాన్ని మర్చిపోతే.. ఆ సంపద ఎవరికి ఇవ్వాలో తెలియదని పేర్కొన్నారు. భవిష్యత్తులో పెద్ద పెద్ద ఎయిర్‌పోర్టులు, విశాలమైన రోడ్లు ఉంటాయి కానీ వాటిని వాడుకునేందుకు మనుషులే ఉండరని చంద్రబాబు కీలక వ్యాఖ్యలు చేశారు.

# కృష్ణా జలాల విషయంలో ఏపీకి భారీ ఊరట.. ట్రైబ్యునల్ కీలక నిర్ణయం



అమరావతి : రాష్ట్ర విభజనతో తెలుగు రాష్ట్రాల మధ్య నదీజలాల పంపిణీపై వివాదాలు తలెత్తుతూనే ఉన్నాయి. ముఖ్యంగా కృష్ణా నది జలాల వాటపై ఇబ్బందులు మరీ ఎక్కువనే చెప్పాలి. రెండురాష్ట్రాల మధ్య కేంద్రం పెద్దన్న పాత్రను పోషిస్తూనే ఉంది. పలు కారణాల వల్ల కేఆర్ఎంబీ సమావేశా లకు ఏదో ఒక రాష్ట్రం గైర్హాజరవుతూనే ఉంది. ఈ నేపథ్యంలో కేఆర్ఎంబీ సమావేశంలో కీలక నిర్ణయాలు తీసుకుంటున్నారు. తాజాగా, ఈ జలాలపై ట్రైబ్యునల్ విచారణ మళ్లీ మొదలైంది.కృష్ణా నదీ జలాల పంపిణీ విషయంలో ఆంధ్రప్రదేశ్‌కు భారీ ఊరట లభించింది. తెలుగు రాష్ట్రాల మధ్య వాటాల పంపిణీపై కృష్ణా నదీ జలాల ట్రైబ్యునల్ కీలక నిర్ణయం తీసుకుంది. ఈ విషయంలో ఏపీ వాదనలతో ఏకీభవిం చిన ట్రైబ్యునల్.. 2023 ఆర్డినెన్స్ ప్రకారం కేటాయింపులపై వేర్వేరుగా వాదనలు వినేందుకు సమ్మతి తెలిపింది. ఫిబ్రవరి 19, 20, 21 తేదీల్లో మూడు రోజులపాటు ఏపీ వాదనలు వింటామని ట్రైబ్యునల్ స్పష్టం చేసింది. విభజన చట్టంలోని సెక్షన్ 89 ప్రకారం ప్రాజెక్టుల వారీగా నీటి కేటాయింపులపై ఏపీ వాదనలు వినిపించింది. మొత్తం 811 టీఎంసీల్లో ఏపీకి కేటాయించిన 512 టీఎంసీలను వాటానే కొనసాగించాలనే రాష్ట్ర ప్రభుత్వ వాదనలకు ట్రైబ్యునల్ అనుమతి ఇచ్చింది. అయితే, ఈ మొత్తం నీటిలో తెలంగాణకు 299 టీఎంసీలు మాత్రమే దక్కుతాయని ఏపీ వాదనలు వినిపించనుంది.అటు, తెలుగు రాష్ట్రాల మధ్య కృష్ణా జలాల పునః పంపిణీపై కేడబ్ల్యూడీటీ -2 ఎదుట గురువారం వాదనలు మొదలయ్యాయి. తెలంగాణ తరపున మొదటి రోజు విచారణకు ఆ రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి హాజరయ్యారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు కేటాయించిన 811 టీఎంసీల్లో 555 టీఎంసీలు తమకు దక్కాలని తెలంగాణ డిమాండ్ చేస్తోంది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో తెలంగాణ ప్రాంత ప్రాజెక్టులను నిర్లక్ష్యం చేశారని.. ప్రత్యేక రాష్ట్ర ఉద్యమం మొదలైందే నీళ్లల్లో జరిగిన అన్యాయంపై అని స్టేట్‌మెంట్ ఆన్ కేస్‌లో పేర్కొంది.తెలంగాణ తరపున సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాది వైద్యనాథన్, సీడబ్ల్యూసీ మాజీ చైర్మన్ కుశ్వందర్ వోహ్రా, అడ్వొకేట్ రవీందర్ రావు కృష్ణా జలాల పంపకాలకు సంబంధించి సాంకేతిక అంశాలు సహా వాదనలు వినిపిస్తారు. మొదటి రోజు విచారణకు అడ్వొకేట్ జనరల్ సుదర్శన్ రెడ్డి, ఇరిగేషన్ అడ్వైజర్ ఆదిత్యనాథ్ దాస్ సహా పలువురు ఇంజనీర్లు హాజరయ్యారు. ఏపీ తరఫున వాదనలు వినిపించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధమైంది.

# జగన్ ట్వీట్‌కు బదులిచ్చిన ఏపీ బీజేపీ ఎమ్మెల్యే.. షాకైన టీడీపీ శ్రేణులు.. కాసేపటికే పోస్టు డిలీట్!



అమరావతి : ఆయన బీజేపీ తరఫున ఎమ్మెల్యేగా పోటీ చేసి విజయం సాధించారు. జాతీయ పార్టీలో ఉన్నా సరే.. ఆయనకు తాను గతంలో పని చేసిన టీడీపీ పట్ల, ఆ పార్టీ అధినేత చంద్రబాబు నాయుడి పట్ల గౌరవం ఉంది. చంద్రబాబు దగ్గరే తాను రాజకీయాల్లో ఓనమాలు నేర్చుకున్నానని ఆయన ఇప్పటికీ చెబుతుంటారు. అదే జగన్ విషయానికి వచ్చే సరికి విమర్శలు గుప్పించడంలో ఆయన ముందుంటారు. అలాంటి నేత జగన్ చేసిన పోస్టుకు రిప్లయ్ ఇచ్చారు.ఏపీ రాజకీయాల గురించి తెలిసిన వారికి బీజేపీ ఎమ్మెల్యే సుజనా చౌదరి గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. టీడీపీతో పాలిటిక్స్‌లోకి అడుగుపెట్టిన సుజనా.. ప్రస్తుతం బీజేపీ తరఫున విజయవాడ వెస్ట్ నుంచి ఎమ్మెల్యేగా ఉన్నారు. 2010లో టీడీపీ నుంచి రాజ్యసభకు ఎన్నికైన సుజనా చౌదరి.. 2014 నవంబర్ 9న కేంద్ర కేబినెట్ విస్తరణ సందర్భంగా సహాయ మంత్రి పదవిని పొందారు. ఆ తర్వాత 2019 ఏపీ ఎన్నికల్లో టీడీపీ ఓడాక.. సుజనాతోపాటు టీడీపీకి చెందిన నలుగురు రాజ్యసభ సభ్యులు బీజేపీలో చేరిన సంగతి తెలిసిందే.టీడీపీని వీడి బీజేపీలో చేరినప్పటికీ.. సుజనా చౌదరి మాత్రం సందర్భం వచ్చినప్పుడల్లా చంద్రబాబు నాయుడి పట్ల తన అభిమానాన్ని చాటుకుంటూనే ఉన్నారు. 2024 ఏపీ అసెంబ్లీ ఎన్నికల సమయంలో సుజనా చౌదరి ఓ సందర్భంలో మాట్లాడుతూ.. చంద్రబాబు నాయుడు తనకు రాజకీయంగా ఓనమాలు నేర్పించారని అన్నారు. సుజనా బీజేపీలో చేరినప్పటికీ.. టీడీపీ వాళ్లు ఆయన్ను ఇప్పటికీ తమలో ఒకడిగానే చూస్తుంటారు.టీడీపీతో, చంద్రబాబు నాయుడితో ఇంతటి సన్నిహిత సంబంధాలు ఉన్న సుజనా చౌదరి వైఎస్సార్‌సీపీ అధినేత జగన్‌పై విమర్శలు చేస్తుంటారనే సంగతి కూడా తెలిసిందే. అలాంటిది.. జగన్ మోహన్ రెడ్డి ఎక్స్ వేదికగా చేసిన పోస్టుకు సుజనా చౌదరి స్పందించడం అందర్నీ ఆశ్చర్యానికి గురి చేసింది.జగన్ చిన్న కుమార్తె వర్షా రెడ్డి లండన్‌లోని కింగ్స్ కాలేజీ నుంచి మాస్టర్స్ పూర్తి చేసిన సంగతి తెలిసిందే. వర్షా రెడ్డి స్నాతకోత్సవ కార్యక్రమంలో పాల్గొనేందుకు జగన్, ఆయన సతీమణి భారతి ఇటీవల లండన్ వెళ్లారు. మాస్టర్ ఆఫ్ ఫైనాన్స్‌లో డిస్టింక్షన్లో పాసైన వర్షా రెడ్డి.. తాము గర్వించేలా చేసిందంటూ జగన్ గురువారం రాత్రి ఎక్స్ వేదికగా తమ ఫ్యామిలీ ఫొటోను పోస్టు చేశారు. ఈ పోస్టు చూసి జగన్ అభిమానులు సంబరపడిపోతున్నారు.అయితే ఎవరూ ఊహించని రీతిలో బీజేపీ ఎమ్మెల్యే, చంద్రబాబుకు సన్నిహితుడిగా పేరొందిన సుజనా చౌదరి జగన్ ట్వీట్‌కు స్పందించారు. 'లండన్‌లోని ప్రఖ్యాత కింగ్స్ కాలేజీ నుంచి డిస్టింక్షన్లో గ్రాడ్యుయేషన్ పూర్తి చేసిన వర్షా రెడ్డికి హృదయపూర్వక అభినందనలు. నువ్వు మరిన్ని విజయాలు సాధించాలని ఆంకాక్షిస్తున్నా' అంటూ జగన్ ట్వీట్‌ను కోట్ చేస్తూ సుజనా చౌదరి పోస్టు చేశారు. దీంతో కాసేపట్లోనే ఇది వైరల్ అయ్యింది. వైఎస్ జగన్ అభిమానులు థ్యాంక్యూ సుజనా చౌదరి గారూ అంటూ కామెంట్లు చేయగా.. టీడీపీ సానుభూతిపరులు మాత్రం ఇప్పుడు ఇది అవసరమా? అంటూ కామెంట్స్ పెట్టారు.ఏమైందో తెలీదు గానీ కాసేపట్లోనే సుజనా చౌదరి తన పోస్టును డిలీట్ చేశారు. బహుశా ప్రయివేట్‌గా జగన్‌కు మెసేజ్ పెట్టబోయి ఆయన ఇలా పబ్లిక్‌గా అందరికీ కనిపించేలా పోస్టు చేసి ఉంటారు. ఆ తర్వాత అసలు విషయం తెలుసుకొని వెంటనే డిలీట్ చేసి ఉంటారనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఆయన ఏ కారణంతో ఆ పోస్టు డిలీట్ చేశారో చెప్పలేం గానీ.. రాజకీయ వైరుధ్యంతో సంబంధం లేకుండా నేతల మధ్య ఇలాంటి సంబంధాలు ఉండటం మాత్రం కచ్చితంగా ఆహ్వానించదగ్గ పరిణామమే.

# దావోస్ పర్యటనకు ముందు కీలక పరిణామం.. తమిళనాడుకు షాకిచ్చిన చంద్రబాబు




అమరావతి : దావోస్ పర్యటన వేళ కీలక పరిణామం చోటు చేసుకుంది. తమిళనాడుకు భారీగా పెట్టుబడులు తీసుకురావడంలో సక్సెస్ అయిన వ్యక్తిని సీఎం చంద్రబాబు ఏపీకి రప్పించారు. ఆంధ్రప్రదేశ్ ఎకనామిక్ డెవలప్‌మెంట్ బోర్డు సీనియర్ వైస్ ప్రెసిడెంట్‌గా సరిన్ పరాపరకత్‌ను ఏపీ సర్కార్ నియమించింది. మరోవైపు.. ఏపీలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో పెట్టుబడులపై దృష్టిసారించింది. ఇప్పటికే భారీగా ప్రాజెక్టులకు ఆమోదం కల్పించింది. ఆంధ్రప్రదేశ్‌కు పెట్టుబడులు తీసుకురావడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని బృందం.. దావోస్‌లో పర్యటించనుంది. ఈనెల 20వ తేదీ నుంచి 4 రోజుల పాటు ఏపీ బృందం దావోస్‌లోని వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్‌కు హాజరు కానుంది. ఈ నేపథ్యంలోనే ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడులు పెట్టేందుకు ప్రపంచంలోనే పెట్టుబడిదారులు, కంపెనీలను దావోస్ నుంచి తీసుకువచ్చేందుకు అన్ని ప్రయత్నాలు చేస్తున్నారు. ఇక ఇప్పటికే ఏపీలో కొత్తగా ఎకనామిక్ డెవలప్‌మెంట్ బోర్డును చంద్రబాబు ప్రభుత్వం ఏర్పాటు చేసింది. అయితే ఈ ఎకనామిక్ డెవలప్‌మెంట్ బోర్డు వైస్ ప్రెసిడెంట్ నియామకం విషయంలో చంద్రబాబు తన మైండ్ గేమ్ ప్రదర్శించారు. తమిళనాడుకు చెందిన వ్యక్తిని ఆ స్థానంలో నియమించారు.ఆంధ్రప్రదేశ్ ఎకనామిక్ డెవలప్‌మెంట్ బోర్డు సీనియర్ వైస్ ప్రెసిడెంట్‌గా ఎన్నికైన సరిన్ పరాపరకత్ ఆధ్వర్యంలో తమిళనాడుకు భారీగా పెట్టుబడులు వచ్చాయి. సరిన్ పరాపరకత్ గైడెన్స్‌లో సులభమైన సింగిల్ విండో ప్రక్రియల కారణంగా దేశంలో గుజరాత్ తర్వాత తమిళనాడు పెట్టుబడిదారులకు అత్యంత అనుకూలమైన రాష్ట్రంగా ఉండడం గమనార్హం. ఇక ఈనెల 2వ తేదీన ఆయనకు ఈ పదవిలో చేరారు. అయితే సరిన్ పరాపరకత్ దావోస్ పర్యటనకు ముందు.. ఏపీకి రావడం తమిళనాడుకు పెద్ద ఎదురుదెబ్బగా ఆర్థిక నిపుణులు అంచనా వేస్తున్నారు.ఇక ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడులను ఆకర్షించేందుకు అన్ని ప్రభుత్వ శాఖలకు ఒకే ఏజెన్సీగా ఉండేలా ఈ ఎకనామిక్ డెవలప్‌మెంట్ బోర్డును బలోపేతం చేసే దిశగా చంద్రబాబు ప్రభుత్వం కీలక అడుగులు వేస్తోంది. ఇప్పటివరకు వివిధ కన్సల్టెన్సీ సంస్థల నుంచి మొత్తం 10 మంది టాప్ ఎగ్జిక్యూటివ్‌లను నియమించారు. ఇన్వెస్ట్ ఇండియా నుంచి మరో ఇద్దరి నియామకం జరిగింది. దావోస్‌లో జరిగే వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్‌లో విదేశీ పెట్టుబడిదారులను ఆకర్షించేందుకు.. ఈ టీమ్ నాయకత్వం వహించనుంది.అయితే గతంలో 2014-2019 వరకు ఏపీ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ఈ ఎకానమిక్ బోర్డులో పనిచేసిన దాదాపు 12 మంది సీనియర్ ఎగ్జిక్యూటివ్‌లను తిరిగి తీసుకువచ్చారు. ఏపీకి పక్కనే ఉన్న తమిళనాడులో పెట్టుబడిదారులకు ఉన్న పరిస్థితుల కారణంగా.. వారికి ఆంధ్రప్రదేశ్ అనుకూలంగా కనిపిస్తోంది. ఏపీలో చంద్రబాబు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వ్యాపారాలు చేయడంలో మెరుపు వేగం కనబరుస్తుండటంతో ఇన్వెస్టర్ల చూపు ఆంధ్రప్రదేశ్‌పై పడింది. ఇక ఇటీవలె ఏపీ కేబినెట్ రూ.78 వేల కోట్ల విలువైన ఇంధన ప్రాజెక్టులకు ఆమోదం తెలిపింది. ఇక ఈ 4 ప్రాజెక్టులకు సంబంధించి జనవరి 6వ తేదీన ప్రభుత్వం ఉత్తర్వులు కూడా జారీ చేసింది. ఈ ప్రాజెక్టుల ప్రతిపాదన తేదీ నుంచి ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసే వరకు కేవలం 2 నెలల్లోనే ప్రభుత్వం అన్ని అనుమతులు ఇవ్వడం గమనార్హం.అయితే తమిళనాడులో పెట్టుబడులు పెట్టేందుకు కావాల్సిన భూమి చాలా ఖరీదైందని ఓ సీనియర్ అధికారి పేర్కొన్నారు. అందుకే నీరు, భూమి ఎక్కువగా ఉండే పరిశ్రమలను ఆంధ్రప్రదేశ్ వైపు తిప్పుకోవాలని ప్రభుత్వం చూస్తోందని తెలిపారు. ఇక ఎలక్ట్రానిక్స్, ఆటోమొబైల్ రంగాల వైపు తమిళనాడు అడుగులు వేస్తుండగా.. స్టీల్, పెట్రోకెమికల్స్ వంటి రంగాలపై ఆంధ్రప్రదేశ్ దృష్టి సారించింది. ఈ నేపథ్యంలోనే సరిన్ పరాపరకత్ ఆధ్వర్యంలో ఈసారి దావోస్ పర్యటనలో ఏపీకి భారీగా పెట్టుబడులు వస్తాయని చంద్రబాబు సర్కార్ కోటి ఆశలతో ఉంది.

# Hope and dread



The Gaza truce between Hamas and Israel may be fragile but it is still welcome as it offers some relief to beleaguered peopleThe recent announcement of a potential truce between Israel and Hamas has brought a mix of cautious hope and lingering fear to those on both sides of the conflict. After months of violence and suffering following the devastating events of October 2023, which saw Hamas's deadly incursion into Israel and the subsequent retaliatory offensive, the prospect of a ceasefire offers a moment of relief. However, the road ahead remains fraught with uncertainty. The conflict has left deep scars on both Israeli and Palestinian communities. For Israelis, the abduction of hostages—including women, children, and elderly civilians—has been a source of immense anguish. The release of 33 hostages as part of the initial phase of the ceasefire would bring some relief, but many fear the fragile agreement could collapse, leaving their loved ones in limbo. In Gaza, the humanitarian crisis is dire. The death toll exceeds 46,000, with women and children accounting for over half of the fatalities. Massive displacement has left 90 per cent of the population—approximately 2.3 million people—homeless. Entire neighbourhoods lie in ruins, and the lack of basic necessities has pushed residents to the brink of famine.The proposed truce, brokered by the United States, Egypt, and Qatar, outlines a three-phased agreement. The first phase involves the exchange of hostages and Palestinian detainees, with the release of women, children, and the elderly prioritised. Subsequent phases would address the release of soldiers and other male captives, along with broader discussions to halt hostilities. A crucial component of the ceasefire includes a surge in humanitarian aid to Gaza. This would enable displaced Palestinians to return to their homes and help rebuild critical infrastructure. Yet, the long-term success of this agreement hinges on both sides' willingness to engage in meaningful negotiations during the second phase. The fragile nature of previous ceasefires—such as the one in November 2023 that lasted only a week—underscores the difficulty of achieving lasting peace. Key obstacles include Hamas's insistence on maintaining its military capabilities and Israel's objective to dismantle Hamas's governing structures. Both sides are under immense domestic and international pressure, but deeply entrenched mistrust makes compromise elusive. For hostages' families, uncertainty looms large. Many remain haunted by the possibility that their loved ones may not survive captivity if the true fails. Meanwhile, Palestinians fear that a breakdown in talks could trigger renewed violence, exacerbating an already catastrophic situation. If the ceasefire holds, it could mark the beginning of a much-needed reprieve for Gaza's beleaguered population. Immediate priorities include addressing food insecurity, medical shortages, and the rebuilding of homes and infrastructure. International aid would play a critical role in alleviating the humanitarian crisis, but long-term recovery would require substantial investment, political stability and lasting peace.

# The war they waged, the price we paid


With Trump's return, the stage is set for continuation of the bloodstained legacy, with devastating consequences for the world's most vulnerable The Vietnam War should have been the United States' breaking point—a humiliating defeat that exposed the futility of projecting brute force in a world that had long learned to resist imperialism. But instead of becoming a sobering moment of reflection, it ignited a chain reaction of conflicts, interventions, and proxy wars that would devastate nations and leave millions dead. From Ronald Reagan to Joe Biden, the American war machine has not only endured but expanded, thriving on chaos and suffering. With Donald Trump poised to return, his new administration promises to perpetuate this bloodstained legacy, consolidating power at home while unleashing destruction abroad.Reagan's tenure marked a revival of the Cold War mindset, framed by a simplistic, almost cartoonish view of global politics.His administration orchestrated covert operations and military interventions with reckless abandon, leaving a trail of devastation across continents. In Grenada, a minuscule island nation, the U.S. flexed its muscle in a laughable display of overkill. Yet, the price for the people of Grenada was far from humorous—hundreds of civilians died in an operation sold as a "rescue mission." In Lebanon, Reagan's deployment of U.S. Marines ended in catastrophe, with 241 servicemen killed in a suicide bombing. The retaliatory shelling of Lebanese villages left countless civilians dead, their stories erased from the official narrative.George H. W. Bush brought the carnage to Panama and Iraq. Operation Just Cause in Panama left at least 3,000 civilians dead, according to independent estimates—numbers far higher than the official U.S. tally.The Gulf War of 1991 killed tens of thousands of Iraqi soldiers and civilians, with entire neighbourhoods flattened by American airpower. The sanctions that followed—a form of economic warfare—led to the deaths of an estimated 500,000 Iraqi children, as reported by UNICEF. But these deaths were dismissed by then-Secretary of State Madeleine Albright as a price worth paying.Bill Clinton's presidency, often remembered for its charm and centrism, was anything but peaceful. Under his watch, NATO's bombing campaign in Kosovo killed an estimated 500 civilians, while strikes on critical infrastructure plunged the region into chaos. In Somalia, Clinton inherited and expanded a disastrous intervention that culminated in the infamous Black Hawk Down incident. The fallout was not limited to American soldiers—it cost the lives of an estimated 10,000 Somali civilians caught in the crossfire.The Bush-Cheney years saw the bloodbath reach industrial levels. The 2003 invasion of Iraq, based on falsified intelligence, unleashed a catastrophe of staggering proportions. By conservative estimates, 200,000 Iraqi civilians died in the war, though many argue the real number exceeds half a million. Afghanistan, initially framed as a righteous response to 9/11, turned into a graveyard for American credibility. The war cost over 70,000 Afghan civilian lives, with many more lost to starvation and disease caused by the destruction of infrastructure.These numbers, while horrifying, barely scratch the surface. Barack Obama, heralded as a harbinger of change, instead became the drone king. Under his administration, drone strikes killed an estimated 3,800 people in Pakistan, Yemen, and Somalia. These numbers include as many as 800 civilians, though independent investigations suggest the real toll is much higher. Libya, once a stable if repressive state, was reduced to a failed state after NATO's intervention, with Obama admitting it was his greatest foreign policy mistake. Yet his admission did nothing to rebuild Libya, now a haven for human



traffickers and militia warlords.Donald Trump's first term shattered even the pretence of restraint. Civilian casualties from U.S. airstrikes in Syria and Iraq soared, with independent monitors estimating at least 4,500 civilians killed in 2017 alone.In Somalia, Trump's loosening of drone strike protocols led to a surge in civilian deaths, including women and children obliterated in remote villages. Yemen's civil war, fueled by U.S.-supplied bombs and logistical support to Saudi Arabia, created what the U.N. calls the world's worst humanitarian crisis. By some estimates, over 377,000 Yemenis have died—many of them from famine and disease exacerbated by the relentless bombing campaigns.Joe Biden's administration, while promising a pivot to diplomacy, has only perpetuated the violence.The withdrawal from Afghanistan, while ending America's longest war, was executed with callous disregard for human life. At least 170 civilians were killed in a single ISIS-K bombing during the chaotic evacuation. Biden's continued drone strikes and military presence in Syria ensure that civilians remain collateral in America's unending "war on terror." In Ukraine, US military aid fuels a war that has already claimed tens of thousands of lives on both sides, with no end in sight.Across these decades, the pattern is unmistakable: the United States does not fight wars for freedom or democracy.It fights for hegemony, resources, and geopolitical advantage, with human lives as expendable currency. The statistics are staggering but fail to capture the depth of the tragedy. From Vietnam to Yemen, from Iraq to Libya, the human cost is always paid by those least equipped to bear it: the poor, the displaced, and the voiceless.In just days, Donald Trump will return to the White House, his second administration poised to escalate the already relentless machinery of American war. This time, the gloves are off—his power more consolidated, his team of loyalists more ruthless, and his ambitions unrestrained. The team surrounding him will be battle-hardened ideologues with little patience for opposition.Trump has openly embraced authoritarian impulses, and his foreign policy will likely mirror his domestic ambitions—unapologetic, ruthless, and geared toward consolidating dominance. For the impoverished, this is a death sentence. The costs will not be borne by those who plan wars from air-conditioned offices or justify them in press briefings but by the powerless: Yemeni mothers sifting through the rubble for scraps, Syrian children cowering as drones circle above, and Gazan families freezing to death amid the ruins of their bombed-out homes. These are not accidents of war; they are deliberate outcomes of a global system that treats human life as expendable in the pursuit of dominance over dignity.The bombs will continue to fall, the starving will continue to die, and the architects of this destruction will dine in opulence, their hands stained with the blood of the voiceless.We collectively absorb these atrocities—not with shock or outrage, but with numbed detachment, anaesthetised by the relentless churn of media cycles and the droning rationalisations of pundits. It is not that we do not care—it is that we have been conditioned not to. Once our souls have been amputated by decades of warmongering, by a system that normalises suffering as the cost of 'security,' we survive in resignation, compelled by the machinery of indifference to keep moving forward.

# US Export Controls: impact on India's AI

US export controls pose new challenges for India's AI and tech ambitionsThe Biden administration's Interim Final Rule (IFR), effective January 2025, introduces strict regulations on the export, reexport and in-country transfer of advanced computing integrated circuits (ICs) and artificial intelligence (AI) model weights. These measures aim to limit the proliferation of advanced technologies with potential military and intelligence applications, particularly in AI-driven systems. While this move marks a significant policy step from the outgoing administration, its future under the next presidency remains uncertain, as the new administration could pause the implementation for review. India, a nation rapidly advancing its AI infrastructure, faces significant challenges under the IFR. Here are the key implications: The IFR enforces licensing requirements for exporting advanced computing ICs and AI model weights, particularly those integral to high-performance AI models. For India, which is heavily investing in AI research and infrastructure, these restrictions may hinder access to state-of-the-art U.S. technologies. A "presumption of denial" applies to licenses for advanced ICs used in training AI models, limiting India's ability to obtain cutting-edge hardware essential for its AI development. The regulations impose stringent controls on advanced closed-weight AI models, while open-weight models are exempt. Since closed-weight models often drive groundbreaking AI research, this limitation could slow India's progress in leveraging advanced US AI models. Restricted access to these critical technologies could delay breakthroughs in AI-driven applications. Although the IFR provides exceptions for low-risk destinations, India is not included in the list of preferred nations. As a result, Indian entities face capped allocations on advanced computing capacity based on total processing performance (TPP). Over the next three years, these limitations could restrict the computational resources available for Indian researchers and developers, potentially stalling AI initiatives. Indian companies seeking US technology will face heightened scrutiny under the IFR, including stringent checks on supply



chain security, personnel vetting, and cybersecurity compliance. These requirements will increase the complexity of partnerships with US firms and may delay India's efforts to scale its AI ecosystem. India's plans to establish advanced data centers and high-performance computing clusters will be directly affected by the new regulations. The IFR mandates compliance with US security standards, such as NIST guidelines, adding operational costs and potential delays. India's ambition to lead global AI collaborations, as demonstrated by its participation in initiatives like the Global Partnership on AI (GPAI), faces friction under these controls. With international partnerships playing a crucial role in India's technological growth, the restrictions on high-performance computing components and AI models could disrupt progress. To mitigate these challenges, India must consider alternative strategies, including strengthening domestic research and development, partnering with non-US technology providers, and leveraging diplomatic channels to negotiate favorable terms with the US The path forward will require Indian companies to adapt rapidly, focusing on self-sufficiency and fostering collaborations beyond traditional partnerships. While the IFR offers limited flexibility through license exceptions and potential adjustments, India's advanced computing and AI ambitions will require resilience and innovation to overcome the regulatory hurdles imposed by these new export controls.


# Diplomacy: The pillar of India's global aspirations

To fulfill its aspirations as a global leader, India must urgently bolster its diplomatic infrastructure by expanding and modernising the Ministry of External AffairsIndia, the world's most populous nation and the largest democracy is emerging as a pivotal force in global affairs. As a leader of the Global South, its growing economic might, strategic autonomy, and commitment to peace have positioned it at the centre of international diplomacy.However, despite these achievements, India's Ministry of External Affairs (MEA)—the critical institution shaping and executing its foreign policy—remains under-resourced. With only about 850 diplomats, the MEA is inadequately equipped to handle the complexities of a rapidly evolving global landscape. For India to realize its potential as a global leader, it must significantly expand its diplomatic infrastructure, scaling the MEA to at least 5,000 personnel. Such an expansion would align with India's ambitions and its stature as a major international power.India's diplomatic requirements have grown substantially alongside its global ambitions.As the world's largest democracy and one of its fastest-growing economies, India's foreign policy must address a wide range of global issues. From trade negotiations and climate change to digital diplomacy and global security, the MEA serves as the nerve center of India's international engagements. India's foreign policy has traditionally been guided by strategic autonomy and a commitment to peace, rooted in the Nehruvian tradition of non-alignment. Leaders like Jawaharlal Nehru and VK Krishna Menon laid the



foundation of an independent foreign policy that prioritized non-violence while asserting India's sovereignty. This legacy of non-alignment, which positioned India as a bridge between competing superpowers, remains a cornerstone of its diplomatic approach.However, the global order is shifting, and India must adapt its foreign policy apparatus to meet modern challenges. Strengthening the MEA is vital not only for safeguarding India's interests but also for crafting a vision capable of influencing global politics. With a population exceeding 1.4 billion and leadership roles in key international forums, India's current diplomatic infrastructure is insufficient for the demands it faces.Countries like the United States, China and Russia deploy thousands of diplomats and foreign policy experts to maintain their global influence. In contrast, India's diplomatic corps, though skilled, is a fraction of the size required. This gap underscores the urgent need for a larger, more specialised MEA capable of shaping global discussions and providing strategic depth across multiple domains. Expanding the MEA to 5,000 personnel would ensure that India's foreign policy is both proactive and comprehensive. Such an expansion is not merely about increasing numbers; it is about cultivating strategic expertise across diverse fields.India's diplomacy must address trade, defense, environmental sustainability, cybersecurity, humanitarian aid, and more. To achieve this, the MEA must recruit specialists who can navigate these complex issues. During the Cold War, figures like US Secretary of State Henry Kissinger demonstrated the transformative power of strategic brilliance in diplomacy. Similarly, India needs diplomats capable of long-term thinking and crafting policies that reflect its evolving global role. India's foreign policy must anticipate global trends rather than merely react to events. To compete with global powers like the US, Russia, and China, India requires a diplomatic team adept at building alliances, leveraging emerging opportunities, and addressing global challenges. This necessitates investments in strategic thinking and specialised knowledge. The MEA must develop expertise in fields such as space diplomacy, climate change negotiations, global trade, and defense strategy. Moreover, diplomats must engage with governments, businesses, think tanks, and civil society to shape decisions in India's favour.A well-staffed MEA would enable India to better engage with key global issues and deepen its relationships with major powers. Just as the US relied on figures like Robert McNamara and John Foster Dulles to shape its diplomacy, India must nurture a generation of visionary diplomats. These individuals should possess deep understanding of global security, international law, multilateral organisations, and global trade—qualities exemplified by VK Krishna Menon, who championed India's interests on the international stage during the 1950s. Expanding the MEA is not just about addressing immediate challenges but about aligning India's diplomatic capabilities with its evolving priorities. Experts in climate change, energy security, trade relations, and technology diplomacy are essential to ensuring a forward-thinking foreign policy.The expanded MEA must also prioritise collaboration with think tanks, academic institutions, and media professionals. These partnerships can provide the intellectual foundation for strategic decisions and help India anticipate emerging global trends. Think tanks and universities—both domestic and international—can offer critical insights into shifting geopolitical dynamics, new economic policies, and other global developments. Engaging with these institutions will ensure that India's foreign policy remains agile and informed. Public diplomacy is another critical component of modern foreign policy. Beyond government-to-government negotiations, India must focus on shaping global perceptions and building relationships with international audiences. The MEA should work closely with media professionals to effectively communicate India's vision and policies to the world. Leveraging India's soft power—its rich culture, democratic ideals, and values—can amplify its global influence and ensure its voice is heard.







# చిక్కుల్లో సర్ఫరాజ్ ఖాన్.. లీకు వీరుడిపై గంభీర్ ఆగ్రహం!



టీమిండియా యువ బ్యాటర్ సర్ఫరాజ్ ఖాన్ చిక్కుల్లో పడినట్లు తెలుస్తోంది. అతనిపై టీమిండియా హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ ఆగ్రహంగా ఉన్నట్లు తెలుస్తోంది. టీమిండియా డ్రెస్సింగ్ రూమ్ విషయాలను మీడియాకు లీక్ చేసేది సర్ఫరాజ్ ఖాన్ అని గంభీర్ సందేహిస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. ఆస్ట్రేలియా పర్యటనలో మెల్‌బోర్న్ టెస్ట్ పరాజయం అనంతరం గంభీర్.. ఆటగాళ్లపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసినట్లు వార్తలు వచ్చాయి.సీనియర్, జూనియర్ అనే తేడా లేకుండా గంభీర్ అందర్నీ క్లాస్ పీకినట్లు ప్రచారం జరిగింది. 'ఇక చాలు.. ఇప్పటికే చాలా చేశారు'అని గంభీర్ ఆటగాళ్లను మందలించినట్లు వార్తలు హల్‌చల్ చేశాయి. అయితే టీమిండియా డ్రెస్సింగ్ రూమ్‌లో జరిగే ప్రతీ విషయం బయటకు రావడం అందర్నీ ఆశ్చర్యానికి గురి చేసింది.డ్రెస్సింగ్ రూమ్ సంభాషణ అక్కడికి పరిమితం కావాలని, మీడియాకు తెలియడం ఏంటని ఇర్ఫాన్ పఠాన్ వంటి మాజీ ఆటగాళ్లు అసంతృప్తి వ్యక్తం చేశారు. గౌతమ్ గంభీర్ కూడా ఈ వ్యవహారంపై ప్రెస్ మీట్‌లో స్పందించాడు. ఇలా డ్రెస్సింగ్ రూమ్ విషయాలను లీక్ చేయడం సరికాదని అభిప్రాయపడ్డాడు.ఈ వ్యవహారాన్ని సీరియస్‌గా తీసుకున్న గంభీర్.. అంతర్గత విచారణ చేపట్టినట్లు ఓ జాతీయ ఛానెల్ పేర్కొంది. లీకు వీరుడిని కనిపెట్టడంపై స్పెషల్ ఫోకస్ పెట్టినట్లు సమాచారం. అయితే ఈ సంభాషణను సర్ఫరాజ్ ఖాన్ లీక్ చేసి ఉంటాడని గంభీర్ భావిస్తున్నట్లు తెలుస్తోంది.ఒకవేళ సర్ఫరాజ్ ఖానే ఈ వ్యవహారంలో దోషిగా తేలితే అతనిపై కఠిన చర్యలు తీసుకునే అవకాశం ఉంది. ఇప్పటికే జట్టులోకి రావడానికి చాలా కష్టపడిన సర్ఫరాజ్ ఖాన్.. అనవసర విషయాల్లో తలదూర్చి కెరీర్‌ను ప్రమాదంలో పడేసుకున్నాడని ఫ్యాన్స్ భావిస్తున్నారు. దేశవాళీ టోర్నీల్లో రికార్డుల మీదు రికార్డులు నెలకొల్పినా సెలెక్టర్లు సర్ఫరాజ్ ఖాన్‌ను పట్టించుకోలేదు. ఫిట్‌నెస్ సమస్యలు కారణంగా చూపించి అతన్ని ఎంపిక చేయలేదు. సొంతగడ్డపై ఇంగ్లండ్‌తో సిరీస్‌కు ఎంపికైన సర్ఫరాజ్ ఖాన్.. కేఎల్ రాహుల్ గైర్హాజరీలో అవకాశాన్ని అందుకొని సత్తా చాటాడు. 6 టెస్ట్‌ల్లో ఒక శతకంతో పాటు 3 హాఫ్ సెంచరీలు నమోదు చేశారు. ఆస్ట్రేలియా పర్యటనకు ఎంపికైనా తుది జట్టులో చోటు దక్కించుకోలేకపోయాడు.

# కరుణ్ నాయర్, మయాంక్ అగర్వాల్!

ప్రతిష్టాత్మక దేశవాళీ వన్డే టోర్నీ విజయ్ హజారే ట్రోఫీలో విదర్భ జట్టు తొలి సారి ఫైనల్‌కు చేరింది. గురువారం వడోదర వేదికగా జరిగిన సెమీఫైనల్-2 మ్యాచ్‌లో విదర్భ 69 పరుగుల తేడాతో మహారాష్ట్రపై విజయం సాధించింది. వడోదర కెప్టెన్ కరుణ్ నాయర్ మరోసారి సాధికారిక ప్రదర్శనతో ఆకట్టుకున్నాడు. ఈ టీమిండియా వెటరన్ బ్యాటర్ 44 బంతుల్లో 9 ఫోర్లు, 5 సిక్స్‌లతో 88 పరుగులతో అజేయంగా నిలిచాడు.

దాంతో ముందుగా బ్యాటింగ్ చేసిన విదర్భ నిర్ణీత 50 ఓవర్లలో 3 వికెట్లకు 380 పరుగుల భారీ స్కోర్ చేసింది. విజయ్ హజారే ట్రోఫీ చరిత్రలోనే విదర్భకు ఇది అత్యధిక స్కోర్ కావడం విశేషం. కరుణ్ నాయర్‌తో పాటు ఓపెనర్లు ధ్రువ్ షోరే(120 బంతుల్లో 14 ఫోర్లు, సిక్స్‌తో 114), యశ్ రాథోడ్(101 బంతుల్లో 14 ఫోర్లు, సిక్స్‌తో 116) శతకాలతో రాణించగా.. వికెట్ కీపర్ జితేశ్ శర్మ(33 బంతుల్లో 3 ఫోర్లు, 3 సిక్స్‌లతో 51) హాఫ్ సెంచరీతో సత్తా చాటాడు. మహారాష్ట్ర బౌలర్లలో ముఖేష్ చౌదరి రెండు వికెట్లు తీయగా.. సత్యజీత్ బచ్చావ్ ఓ వికెట్ పడగొట్టాడు.అనంతరం లక్ష్యచేధనకు దిగిన మహారాష్ట్ర నిర్ణీత 50 ఓవర్లలో 7 వికెట్లకు 311 పరుగులు చేసి ఓటమిపాలైంది. కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్(7) విఫలమవ్వగా.. మరో ఓపెనర్ అర్శిన్ కులకర్ణి(101 బంతుల్లో 8 ఫోర్లు, సిక్స్‌తో 90) తృటిలో శతకం చేజార్చుకున్నాడు. అంకిత్ బావ్నె(49 బంతుల్లో 5 ఫోర్లతో 50) హాఫ్ సెంచరీతో రాణించగా..నిఖిల్ నాయక్(26 బంతుల్లో 4 ఫోర్లు, 3 సిక్స్‌లతో 49) ఒక్క పరుగు తేడాతో అర్ధ శతకాన్ని చేజార్చుకున్నాడు.విదర్భ బౌలర్లలో దర్శన్ నల్కండే(3/64), నచికేత్ భుటే(3/68) మూడేసి వికెట్లతో రాణించగా.. పార్థ్ ఓ వికెట్ పడగొట్టాడు.

కరుణ్ నాయర్ ఊచకోత..: ఈ టోర్నీలో కరుణ్ నాయర్ అసాధారణ ప్రదర్శన కొనసాగుతోంది. ఈ టోర్నీలో ఇప్పటి వరకు ఆడిన ఏడు ఇన్నింగ్స్‌ల్లోనూ కరుణ్ నాయర్ బౌలర్లపై కనికరం లేకుండా విరుచుకుపడ్డాడు. వరుసగా 112 నాటౌట్, 44 నాటౌట్, 163 నాటౌట్, 112, 122 నాటౌట్, 88 నాటౌట్‌లతో మొత్తం 752 పరుగులు చేశాడు. అతని యావరేజ్ 75.2గా నమోదైంది. ఈ ఏడు ఇన్నింగ్స్‌ల్లో ఐదు సెంచరీలతో పాటు ఒక హాఫ్ సెంచరీ ఉంది. ఈ ఏడు ఇన్నింగ్స్‌ల్లో అతను ఒక్కసారి మాత్రమే ఔటవ్వడం విశేషం. ఈ ప్రదర్శన నేపథ్యంలో కరుణ్ నాయర్‌ను భారత జట్టులోకి తీసుకోవాలనే డిమాండ్ వ్యక్తమవుతోంది.

కర్ణాటకతో ఫైనల్..

తొలి సెమీఫైనల్లో హరియాణపై విజయం సాధించిన కర్ణాటకతో విదర్భ టైటిల్ పోరులో తలపడనుంది. ఈ మ్యాచ్ వడోదర వేదికగా శనివారం జరగనుంది. విదర్భ సారథిగా కరుణ్ నాయర్ తన సొంతరాష్ట్రమైన కర్ణాటకతో తలపడనున్నాడు. తుది జట్టులో అవకాశం ఇవ్వకపోవడంతో వడోదరకు మారిన కరుణ్ నాయర్ తన అసలు సిసలు సత్తా ఏంటో చాటి చెప్పాడు. ఒంటిచేత్తో విదర్భను తొలిసారి ఫైనల్‌కు చేర్చాడు. ఇప్పుడు తన హోమ్ టీమ్‌పైనే ఫైనల్ మ్యాచ్ ఆడేందుకు సిద్ధమయ్యాడు. కర్ణాటక జట్టుకు మయాంక్ అగర్వాల్ సారథ్యం వహిస్తున్నాడు.

# బ్లాక్ ఔట్ ఫిట్‌లో కిల్లింగ్ లేడీ




తెలుగు ప్రేక్షకులకు ఓం భీమ్ బుష్, గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి, మనమే సినిమాలతో పరిచయం అయిన ముద్దుగుమ్మ ఆయేషా ఖాన్. మంచి బ్రేక్ కోసం ఎదురు చూస్తున్న ఈ అమ్మడు సోషల్ మీడియాలో రెగ్యులర్‌గా అందాల ఆరబోత ఫోటోలతో ఆకట్టుకుంటూ ఉంది. హిందీ బిగ్ బాస్ సీజన్ 17లో కనిపించిన ఈ అమ్మడు ఆ తర్వాత బుల్లి తెరపై చాలా షోల్లోనూ నటించి హిందీ ప్రేక్షకులకు చేరువ అయ్యింది. హిందీ సినిమాల్లో ప్రయత్నిస్తున్న సమయంలో టాలీవుడ్ నుంచి ఈ అమ్మడికి ఛాన్స్‌లు వచ్చాయి. హీరోయిన్ పాత్రల్లో నటించడం కోసం తాపత్రయ పడుతున్న ఈ అమ్మడు మెల్ల మెల్లగా అటువైపుగా వెళ్తుంది.ఏక్తా కపూర్ యొక్క కసౌతి జందగీ కే ఆకట్టుకున్న ఆయేషా ఖాన్ బుల్లి తెరపై హీరోయిన్ రేంజ్ గుర్తింపు దక్కించుకుంది. మంచి ఫిజిక్‌తో పాటు హీరోయిన్స్ రేంజ్‌లో స్కిన్ షో చేయడంతో అందరి దృష్టిని ఆకర్షించింది. హిందీ సినిమా ఇండస్ట్రీలో చిన్నా చితకా ఆఫర్లు వచ్చినా పెద్దగా పట్టించుకోని ఈ అమ్మడు టాలీవుడ్‌లో సినిమా ఆఫర్లు దక్కించుకుంది. అందమైన ఈ అమ్మడు తెలుగులో మొదటగా ముఖచిత్రం అనే సినిమాలో నటించింది. ఆ సినిమాతో పెద్దగా గుర్తింపు రాలేదు. అయినా తన ప్రయత్నం ఆపలేదు. తెలుగులో సినిమా ఆఫర్లు సొంతం చేసుకుంటూనే ఉంది.తాజాగా సోషల్ మీడియా ద్వారా ఈ అమ్మడు అందమైన ఫోటోలను షేర్ చేసింది. ఇన్‌స్టాగ్రామ్‌లో 5.5 మిలియన్‌ల ఫాలోవర్స్‌ను కలిగి ఉన్న ఈ అమ్మడు సోషల్ మీడియా ద్వారా రెగ్యులర్‌గా తన అందమైన ఫోటోలను షేర్ చేస్తూ ఉంటుంది. ఆకట్టుకునే అందంతో పాటు మంచి ఫిజిక్ అంటూ నెటిజన్స్ రెగ్యులర్‌గా ఈమె ఫోటోలకు ఫిదా అవుతూ కామెంట్స్ చేస్తు ఉంటారు. తాజాగా బ్లాక్ డ్రెస్‌లో ముక్కు పుడకతో కవ్వించే చూపులతో స్టైలిష్ ఫోజ్ ఇచ్చిన ఈ అమ్మడి ఫోటోలు నెట్టింట వైరల్ అవుతున్నాయి.తెలుగులో గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి సినిమాలో ఈమె ఒక పాటలో కనిపించి కన్నుల విందు చేసింది. ప్రస్తుతం బాలీవుడ్‌లో రూపొందుతున్న జాట్ సినిమాలో నటిస్తోంది. సన్నీ డియోల్ ప్రధాన పాత్రలో టాలీవుడ్ దర్శకుడు గోపీచంద్ మలినేని దర్శకత్వంలో రూపొందుతున్న ఈ సినిమాతో బాలీవుడ్‌లో మొదటి సారి కనిపించబోతుంది. ఈసారిపై అంచనాలు భారీగా ఉన్నాయి. ఇటీవల విడుదల అయిన ఫస్ట్‌లుక్‌కి మంచి స్పందన దక్కింది. అందుకే ఈ సినిమా కోసం అంతా ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఈ సినిమా హిట్ టాక్ సొంతం చేసుకుంటే తప్పకుండా బాలీవుడ్‌లో బిజీ హీరోయిన్‌గా ఆయేషా ఖాన్ నిలిచే అవకాశాలు ఉన్నాయి.

# మీనాక్షితో మామూలుగా ఉండదంతే..!



తెలుగు ప్రేక్షకుల ముందుకు వచ్చిన మరో కొత్త భామ మీనాక్షి చౌదరి. ఇచ్చట వాహనములు నిలుపరాదు సినిమా తో టాలీవుడ్ ఎంట్రీ ఇచ్చిన మీనాక్షి చౌదరి ఆ సినిమాతో ఆడియన్స్ ని అలరించగా హిట్ 2 తో పాటు వరుస క్రేజీ ఛాన్స్ లు అందుకుంది. ఓ పక్క యువ హీరోలతో నటిస్తూ స్టార్ సినిమాల్లో కూడా ఛాన్స్ అందుకుంటుంది అమ్మడు. తెలుగులో సూపర్ స్టార్ మహేష్ తో గుంటూరు కారం, కోలీవుడ్ లో దళపతి విజయ్ తో కలిసి నటించిన మీనాక్షి లేటెస్ట్ గా విక్టరీ వెంకటేష్ తో కలిసి సంక్రాంతికి వస్తున్నాం సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చింది.ఆ సినిమా సక్సెస్ తో మీనాక్షి పేరు మరోసారి హైలెట్ గా నిలిచింది. మీనాక్షి కేవలం గ్లామర్ పాత్రలే కాకుండా కంటెంట్ ఉన్న సినిమాలు చేస్తూ వస్తుంది. సంక్రాంతికి వస్తున్నాం సినిమాలో వెంకటేష్ ఎక్స్ లవర్ గా చేసిన మీనాక్షి చౌదరి ఒక డెంటల్ డాక్టర్ అని ఎవరికీ తెలియదు. ఆమె ప్రొఫెషనల్ డెంటల్ డాక్టర్ అని రీసెంట్ ఇంటర్వ్యూలో వెల్లడించింది.అంతేకాదు 2018 లో ఫెమినా మిస్ ఇండియా పోటీలో కూడా హర్యానా నుంచి వచ్చిన అమ్మడు మిస్ ఇండియా గ్రాండ్ ఇంటర్నేషనల్ టైటిల్ గెలుచుకుంది. ఇక అమ్మడు ప్రతి ఒక్కరు జీవితంలో హార్డ్ వర్క్, డిసిప్లేన్ ఈ రెండు పాటిస్తే కచ్చితంగా సక్సెస్ వస్తుందని అంటుంది మీనాక్షి. అంతేకాదు ప్రతి విషయంలో మన పద్ధతి అవతల వారికి ఎలా ఉందో అన్నది చూసుకోవాలని అంటుంది. ఫీల్డ్ ఏదైనా సరే ఇవి పాటిస్తే సక్సెస్ అందుకుంటామని అన్నది.ఇక చిన్నప్పటి నుంచి డాక్టర్, మిస్ ఇండియా కోరికలు నెరవేరాయని.. ఐతే సివిల్ సర్వెంట్ అవ్వాలని ఉండేదని కూడా చెప్పుకొచ్చింది అమ్మడు. సంక్రాంతికి వస్తున్నాం సినిమాతో మరో హిట్ తన ఖాతాలో వేసుకున్న అమ్మడు కెరీర్ లో ఇప్పుడు మరింత జాగ్రత్త పడాలని చూస్తుంది. మీనాక్షికి రాబోతున్న సినిమాలతో కూడా ఇదే లక్ కొనసాగితే తప్పకుండా అమ్మడు కూడా టాప్ లీగ్ లోకి వచ్చే ఛాన్స్ ఉంటుంది. మీనాక్షికి వచ్చిన ఈ లక్కీ ఛాన్స్ ని పర్ఫెక్ట్ గా ప్లాన్ చేసుకుంటే మాత్రం నిజంగానే తెలుగులో ఒక రేంజ్ కి వెళ్లే ఛాన్స్ ఉంటుంది.

# మరో క్రేజీ సీక్వెల్‌లో మృణాల్.. గోల్డెన్ ఛాన్స్..



తెలుగు సినిమాల్లో ఇటీవల క్రేజీ ఆఫర్స్ అందుకొని ప్రత్యేక స్థానాన్ని సంపాదించిన మృణాల్ ఠాకూర్ ఇప్పుడు బాలీవుడ్‌లోనూ తన స్థాయిని పెంచుకుంటోంది. దుల్కర్ సల్మాన్ సరసన 'సీతారామం'లో నటించిన మృణాల్ సాలిడ్ సక్సెస్ సాధించిన తరువాత బాలీవుడ్ వైపు మరింత దృష్టి పెట్టింది. ఓ వైపు తెలుగులో చేస్తూనే నార్త్ లోను బిజీ అవ్వాలని అనుకుంది.తెలుగులో చివరగా ఫ్యామిలీ స్టార్ సినిమాలో నటించిన విషయం తెలిసిందే. పరశురామ్ దర్శకత్వంలో వచ్చిన ఆ సినిమా బాక్సాఫీస్ వద్ద దారుణంగా డిజాస్టర్ అయ్యింది. అనంతరం పాన్ ఇండియా మూవీ కల్కిలో ఒక స్పెషల్ పాత్రతో మెప్పించింది. ఇక మళ్లీ కొంత కాలం అనంతరం కొన్ని కథలు విన్నప్పటికి పెద్దగా నచ్చలేదట. రీసెంట్ గా అడివి శేష్ తో డెకాయిట్ సినిమాకు ఓకే చెప్పింది.అలాగే ప్రస్తుతం ప్రభాస్ లైనప్ లో ఉన్న ఒక సినిమాలో ఛాన్స్ దక్కే అవకాశం ఉన్నట్లు రూమర్స్ వస్తున్నాయి కానీ ఇంకా సరైన క్లారిటీ రాలేదు. ఇక లేటెస్ట్ గా, మృణాల్ ఠాకూర్ మరో బిగ్ మూవీకి గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు తెలుస్తోంది. అజయ్ దేవగణ్ నటించిన బ్లాక్ బస్టర్ హిట్ 'సన్ ఆఫ్ సర్దార్'కి సీక్వెల్ రూపొందనుంది, ఇందులో మృణాల్ ప్రధాన పాత్రలో నటించనుందట.2012లో విడుదలైన 'సన్ ఆఫ్ సర్దార్' తెలుగులో సూపర్ హిట్ అయిన 'మర్యాద రామన్న'కు రీమేక్‌గా తెరకెక్కింది. అజయ్ దేవగణ్ నటనతో ఈ చిత్రం ప్రేక్షకులను ఆకట్టుకుంది. ఇప్పుడు ఆ చిత్రానికి సీక్వెల్ రూపొందించేందుకు మేకర్స్ సిద్ధమవుతున్నారు. అజయ్ దేవగణ్ తన గత పాత్రను తిరిగి చేస్తుండగా, ఈ సీక్వెల్‌లో కథలో కొత్త పంథా, కొత్త పాత్రలను చేరుస్తున్నారు. ఫస్ట్ పార్ట్ లో నటించిన సోనాక్షి సిన్హాను కాదని ఈసారి మృణాల్ ఠాకూర్ ని ఫైనల్ చేసే ఛాన్స్ ఉన్నట్లు సమాచారం.లిస్టులోకి మృణాల్ పేరు రాగానే సినిమా మీద అంచనాలు మరింత పెరిగాయి. మృణాల్ బాలీవుడ్‌లో ఎంట్రీ ఇచ్చినప్పటి నుంచి తన నటనతో ప్రేక్షకులను మెప్పిస్తూ వస్తోంది. 'సూపర్ 30,' 'జెర్సీ' వంటి చిత్రాలతో బాలీవుడ్‌లో మంచి గుర్తింపు పొందిన మృణాల్, ఇప్పుడు అజయ్ దేవగణ్‌తో కలిసి నటించడం తన కెరీర్‌కి పెద్ద టర్నింగ్ పాయింట్‌గా నిలుస్తుందని చెప్పవచ్చు. తన ప్రతి పాత్రలో కొత్తదనాన్ని చూపిస్తూ, బాలీవుడ్‌లో తనకంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని నిలబెట్టుకుంటోంది మృణాల్.సీక్వెల్ కథను మరింత కామెడీ ట్విస్ట్ లతో మిక్స్ చేయనున్న మేకర్స్ త్వరలోనే కీలక అప్డేట్ ఇవ్వనున్నారు. గత సినిమాను మించి ఈసారి కథలో కొత్త మలుపులు, వినోదం, కుటుంబ అనుబంధాలు పుష్కలంగా ఉంటాయని సమాచారం. చిత్ర యూనిట్ తాజాగా విడుదల చేసిన ప్రకటన ప్రకారం, ఈ చిత్రం 2025 జూలై 25న ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. మరి ఈ సీక్వెల్ బాక్సాఫీస్ వద్ద ఎలాంటి రికార్డులను అందుకుంటుందో చూడాలి.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY CHALLA SRIKANTH, PRINTED AT SRINIVASA PRINTERS D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA WEST,(U) VILLAGE, BAPATLA -522101, GUNTUR DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA -522101 GUNTUR DISTRICT, ANDHRA PRADESH,
EDITOR : CHALLA SRIKANTH, RNI : APBIL / 2023 / 86665, CELL: 6281086394 , EMIL SRIKANTH9550389070@GMAIL.COM